ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

సోమవారం 03, ఆగస్టు 2026 16 పేజీలు



# హమ్మయ్య.. శాంతించిన గోదారమ్మ



## మూడు ప్రమాద హెచ్చరికలు ఉపసంహరణ

మళ్లీ కలిసిన భద్రాచలం.. తెరుచుకున్న రహదారులు

మూతపడనున్న గోదావరి బేసిన్ ప్రాజెక్టుల గేట్లు

వరద వీడినా... రైతు కన్నీరు ఆరలేదు

వేల ఎకరాల్లో పంటలపై వరద పంజా

కరకట్టలపైనే అంతిమయాత్రలు... విషాదానికి వరద సాక్ష్యం

ముంపు గ్రామాల్లో బురద... ప్రజలకు కొత్త కష్టాలు

కలెక్టర్ పర్యవేక్షణలో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు

జలదిగ్బంధం వీడగానే ఊపిరి పీల్చుకున్న ప్రజలు

వరద తగ్గినా... వ్యాధుల భయం వెంటాడుతోంది

ప్రజల ప్రాణాలే లక్ష్యంగా అధికార యంత్రాంగం

పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లబాట పట్టిన బాధితులు

నష్టాల అంచనాకు రంగంలోకి అధికారులు

గోదారి శాంతించింది... గాయాలు మాత్రం మిగిల్చింది

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం వద్ద గోదావరి గత నాలుగు రోజుల పాటు ఉగ్రరూపం దాల్చి భద్రాచలం ప్రజలను భయాందోళనలకు గురిచేసి చివరకు శాంతించింది. వరుసగా మూడో, రెండో, తొలి ప్రమాద హెచ్చరికలు ఆదివారం పూర్తిగా ఉపసంహరించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. గత కొన్ని రోజులుగా ఉత్కంఠకు గురైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సాధారణ పరిస్థితుల వైపు అడుగులు వేస్తోంది. అయితే వరద తగ్గినా దాని ముద్ర మాత్రం గ్రామాల్లో, రైతు పొలాల్లో, ప్రజల జీవితాల్లో స్పష్టంగా కనిపిస్తోంది.

శనివారం అర్ధరాత్రి నుంచి గోదావరి నీటిమట్టం క్రమంగా తగ్గడం ప్రారంభమైంది. శనివారం రాత్రి 11 గంటలకు నీటిమట్టం 52.9 అడుగులకు చేరడంతో మూడో ప్రమాద హెచ్చరికను అధికారులు ఉపసంహరించారు. ఆదివారం ఉదయం7:45 నిముషాలకు 47.9 అడుగులకు చేరుకోగానే రెండో ప్రమాద హెచ్చరిక, సాయంత్రం 5 గంటలకు 42.9 అడుగులకు చేరడంతో తొలి ప్రమాద హెచ్చరిక కూడా ఎత్తివేశారు. అయితే రాత్రి 8 గంటలకు 41.70 అడుగులకు చేరుకొని 8,75,787 క్యూసెక్కుల నీటి ప్రవాహం భద్రాచలం బ్రిడ్జి వద్ద నుండి కిందకు ప్రవహిస్తున్నది. దీంతో గోదావరి ఒడ్డున ఉన్న గ్రామాల ప్రజలు, అధికార యంత్రాంగం కొంత ఊరట పొందారు.

2వ పేజీలో...











# గోదావరి వరదలకు దెబ్బతిన్న జాతీయ రహదారి

## ప్రమాద అంచున ప్రయాణం

## తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ప్రజల విజ్ఞప్తి



16వ పేజీలో...



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** గోదావరి వరదల ప్రభావంతో బూర్గంపహాడ్ గ్రామ శివారులో ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతం వేలేరు వెళ్లే జాతీయ రహదారి తీవ్రంగా దెబ్బతిన్నది. రహదారి పక్క భాగం పలుచోట్ల కోతకు గురై అంచులు కుంగిపోవడంతో వాహనాల రాకపోకలు ప్రమాదకరంగా మారాయి. మరోచోట కల్వర్టు సమీపంలో కూడా రహదారి దెబ్బతినడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు

# సింగరేణిలో పంప్ ఆపరేటర్ ప్రమోషన్ వివాదం

నిబంధనల అమలుపై ప్రశ్నలు

కుల ధ్రువీకరణ అభియోగాలతో పాత పోస్టుకు పంపిన యాజమాన్యం

అదనంగా పొందిన వేతనాన్ని రికవరీ చేసిన అధికారులు

ప్రమోషన్లలో పారదర్శకత కోరుతున్న ఉద్యోగులు

కొత్తగూడెం, ప్రభాతవార్త




2వ పేజీలో...



## గోదావరి మాతకు ఘనంగా

# నదీహారతి

వరదలు తగ్గి ప్రజలకు మేలు కలగాలని ప్రార్థనలు

హారతిలో పాల్గొన్న డీఎస్పీ అరుణ్ కుమార్

భక్తులతో కళకళలాడిన గోదావరి స్నాన ఘట్టం

ఆషాఢ మాస విశిష్టతను వివరించిన పురోహితులు

2వ పేజీలో...



9వ పేజీలో...

# ఇక్కడ వైద్యం అందదు

రోగులు ఫుల్.. డాక్టర్ నిల్

మందులు కొరతతో అందని వైద్యం

పడకేసిన ప్రభుత్వ వైద్యశాల

సూది ఉంటే మందు లేదు..... మందు ఉంటే సూది లేదు

లక్షలలో వేతనం.... వైద్యం శూన్యం

**ఆళ్లపల్లి, ప్రభాతవార్త:** 'ప్రభుత్వ వైద్యశాలలను కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా తీర్చిదిద్దుతాం. వైద్య పరీక్షల నుంచి అన్ని రకాల మందులను ఉచితంగా అందుబాటులో ఉంచి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు

## హమ్మయ్య... శాంతించిన గోదారమ్మ..

**మొదటి పేజీ తరువాయి..**





**తెరుచుకున్న రహదారులు... మళ్లీ మొదలైన రాకపోకలు**

వరద ఉధృతి కారణంగా జాతీయ రహదారులు, ప్రధాన రోడ్లు నీటమునిగిపోవడంతో భద్రాచలం అనేక ప్రాంతాలతో సంబంధాలు కోల్పోయింది. నీరు తగ్గిన వెంటనే అధికారులు యుద్ధప్రాతిపదికన రహ దారులను పరిశీలించి రాకపోకలను పునరుద్ధరించారు. రోజుల తరబడి నిలిచిపోయిన బస్సులు, లారీలు, ప్రైవేటు వాహనాలు మళ్లీ గమ్యస్థానాలకు చేరుకోవడం ప్రారంభించాయి. వ్యాపార కార్యకలాపాలు కూడా మెల్లగా పుంజుకుంటున్నాయి.

**కరకట్టలపైనే దహన సంస్కారాలు... వరద మిగిల్చిన విషాదం**

వరద సమయంలో శ్మశానాలు నీటమునగడంతో కరకట్టలపైనే దహన సంస్కారాలు నిర్వహించాల్సి వచ్చింది. ఈ దృశ్యాలు వరద తీవ్రతకు నిదర్శనంగా నిలిచాయి. ప్రకృతి విపత్తు ప్రజల జీవితాలను ఎంతగా అస్తవ్యస్తం చేస్తుందో ఈ సంఘటనలు మరోసారి గుర్తు చేశాయి.

**రైతు పొలాల్లో వరద కన్నీరు**

వేలాది ఎకరాల్లో పత్తి, కూరగాయల పంటలు నీట మునిగిపోయాయి. పంట పూర్తిగా దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి సాగు చేసిన రైతులు ఇప్పుడు నష్టపరిహారం కోసం ప్రభుత్వాన్ని ఆశగా చూస్తున్నారు. పంట నష్టం అంచనా వేసి వెంటనే పరిహారం ప్రకటించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**ముంపు తగ్గినా... ప్రజల కష్టాలు తగ్గలేదు**

నీరు తగ్గిపోయిన తర్వాత అసలు సమస్యలు మొదలయ్యాయి. ఇళ్లలో బురద, చెత్త పేరుకుపోవడం, తాగునీటి సమస్య, విద్యుత్ అంతరాయాలు, దోమల బెడద, అంటువ్యాధుల భయం ప్రజలను వెంటాడుతున్నాయి. పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లకు చేరుకున్న బాధితులు మళ్లీ సాధారణ జీవితం ప్రారంభించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**ప్రాణనష్టం లేకుండా కాపాడిన అధికార యంత్రాంగం**

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, వైద్య, విద్యుత్, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేయడం వల్ల ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా నివారించగలిగాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించడం, నిరంతర హెచ్చరికలు జారీ చేయడం, సహాయక చర్యలు చేపట్టడం ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి.

**ఇక ముందున్న సవాళ్లు**

వరద తగ్గిందని ప్రమాదం పూర్తిగా తొలగిపోయినట్లు కాదు. దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు, తాగునీటి సరఫరా పునరుద్ధరణ, పారిశుధ్య చర్యలు, పంట నష్టం అంచనా, బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం, అంటువ్యాధుల నివారణ వంటి అంశాలు ఇప్పుడు ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారాయి. గోదారమ్మ శాంతించింది... కానీ ఆమె వదిలిన గాయాలు మానాలంటే బాధితులకు తక్షణ సహాయం, రైతులకు నష్టపరిహారం, శాశ్వత వరద నియంత్రణ చర్యలే నిజమైన పరిష్కారంగా నిలుస్తాయి.

# సింగరేణిలో పంప్ ఆపరేటర్ ప్రమోషన్ వివాదం

కొత్తగూడెం, ఆగస్టు 2 ప్రభాతవార్త

సింగరేణి సంస్థలో పంప్ ఆపరేటర్ పదోన్నతుల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. పదోన్నతి పొందిన ఓ ఉద్యోగిని కుల ధ్రువీకరణ పత్రంపై వచ్చిన అభియోగాల నేపథ్యంలో తిరిగి పాత పోస్టుకు పంపడంతో పాటు, ప్రమోషన్ సమయంలో పొందిన అదనపు వేతనాన్ని కూడా రికవరీ చేయడం ఉద్యోగ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఈ ఘటనతో ప్రమోషన్ ప్రక్రియలో అనుసరించే నిబంధనలు, ధ్రువీకరణ విధానంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఈ విధానంలో భాగంగా ఎక్కువ పాయింట్లు సాధించిన కరుణాకర్‌కు పంప్ ఆపరేటర్‌గా పదోన్నతి కల్పించినట్లు తెలిపారు. అయితే ఉద్యోగంలో చేరినప్పుడు సమర్పించిన కుల ధ్రువీకరణ పత్రంపై అభియోగాలు రావడంతో విచారణ అనంతరం అతడిని తిరిగి జనరల్ మజ్దూర్ పోస్టుకే పంపించామని చెప్పారు. ప్రమోషన్ కాలంలో పొందిన అదనపు వేతనాన్ని కూడా నిబంధనల ప్రకారం రికవరీ చేసినట్లు స్పష్టం చేశారు. అయితే ఉద్యోగ సంఘాల వర్గాల్లో మాత్రం ఈ ఘటనపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉద్యోగుల అర్హతలు, ధ్రువీకరణ పత్రాల పరిశీలనను పదోన్నతికి ముందే పూర్తి చేయాల్సి ఉండగా, ప్రమోషన్ ఇచ్చిన తర్వాత చర్యలు తీసుకోవడం వల్ల అనవసర వివాదాలు తలెత్తుతున్నాయని వారు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రమోషన్ ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించాలని, అన్ని అర్హతలను ముందుగానే క్షుణ్ణంగా పరిశీలించాలని ఉద్యోగులు కోరుతున్నారు. ఈ పరిణామాలతో సింగరేణిలో ప్రమోషన్ విధానం, ధ్రువీకరణ వ్యవస్థ, నిబంధనల అమలుపై మరోసారి చర్చ ప్రారంభమైంది. భవిష్యత్తులో ఇలాంటి వివాదాలకు తావులేకుండా యాజమాన్యం స్పష్టమైన మార్గదర్శకాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని ఉద్యోగ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**ఏరియా ఏజీఎం (సివిల్) రామకృష్ణ వివరణ...**



ఈ అంశంపై సింగరేణి కొత్తగూడెం ఏరియా ఏజీఎం (సివిల్) రామకృష్ణ స్పందించారు. సాధారణంగా పంప్ ఆపరేటర్ ఖాళీలు ఏర్పడితే ముందుగా వాల్ ఆపరేటర్లకు సీనియారిటీ ఆధారంగా పదోన్నతులు ఇస్తామని, వారు ఆసక్తి చూపనప్పుడు మాత్రమే జనరల్ మజ్దూర్లను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. జనరల్ మజ్దూర్లలో కూడా పంప్ ఆపరేటర్ విధులు ఎక్కువకాలం నిర్వహించి అధిక పాయింట్లు సాధించిన వారికి అవకాశం కల్పిస్తామని వివరించారు.

**ఇక నుంచి అర్హులకే ప్రమోషన్లు కల్పించాలి : మొగరం శివ, రుద్రంపూర్**



సర్టిఫికెట్లు పరిశీలించకుండానే ఎలా ప్రమోషన్ ఇచ్చారు. దీని కారణంగా అర్హులైన వారికి అన్యాయం జరిగింది. పాత సర్టిఫికెట్లు చూపిస్తే అధికారులు కూడా ఎలా అందలమెక్కిస్తారు అని డిమాండ్ చేశారు. అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఎందుకు ప్రవర్తించారని డిమాండ్ చేశారు. సర్టిఫికెట్లు పరిశీలించకుండా పాత సర్టిఫికెట్లు ఆధారంగా ఎలా ప్రమోషన్ ఇచ్చారు. ప్రమోషన్ పాలసీకి విరుద్ధంగా నిర్ణయం తీసుకున్నారని, అర్హులైన ఉద్యోగులకు అన్యాయం జరిగిందని వారు ఆరోపిస్తున్నారు. కొందరు ఉద్యోగులు కమ్యూనిటీ, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని అనర్హుడికి ప్రాధాన్యం కల్పించారని ఆరోపిస్తూ, మొత్తం ప్రమోషన్ ప్రక్రియపై స్వతంత్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## గోదావరి మాతకు ఘనంగా నదీహారతి

**వరదలు తగ్గి ప్రజలకు మేలు కలగాలని ప్రార్థనలు**

**హారతిలో పాల్గొన్న డీఎస్పీ అరుణ్ కుమార్**

**భక్తులతో కళకళలాడిన గోదావరి స్నాన ఘట్టం**

**ఆషాఢ మాస విశిష్టతను వివరించిన పురోహితులు**

భద్రాచలం కల్చరల్ , ఆగస్టు 2(ప్రభాతవార్త)

పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో గోదావరి మాతకు ఆదివారం సాయంత్రం అంగరంగ వైభవంగా నదీహారతి నిర్వహించారు. గోదావరి వరదలు పూర్తిగా తగ్గిపోయి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాపాడాలని ప్రార్థిస్తూ భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదావరి స్నానఘట్టం వద్ద జరిగిన హారతి కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ అరుణ్ కుమార్ దీపహారతి సమర్పించి గోదావరి మాతకు నమస్కరించారు. భక్తులు, ప్రజలపై గోదావరి మాత ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రామవజ్జల రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆషాఢ మాసం శుక్లపక్ష చతుర్దశి విశిష్టతను వివరించారు. గోదావరి హారతి నిర్వహించడం అత్యంత పుణ్యప్రదమైనదని పేర్కొన్నారు. పురోహితులు గణపతి పూజ, దీపోత్సవం, గోదావరి మాతకు అష్టోత్తర శతనామార్చన నిర్వహించి లోకకళ్యాణం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రతి ఆదివారం నిర్వహించే ఈ నదీహారతిలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గోదావరి మాత ఆశీస్సులు పొందుతున్నారని తెలిపారు. చివరగా శాంతి మంత్రాలతో కార్యక్రమాన్ని ముగించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పూజా సామగ్రిని భద్రాచలం రెడీమేడ్ బట్టల షాప్ అసోసియేషన్ అందించింది. కార్యక్రమంలో సత్యప్రసాద్ శర్మ, పవన్ కుమార్ శర్మ, రామాచార్యులు, వీరభద్ర శర్మ, సుబ్రహ్మణ్యాచార్యులు, తిరుపతిరావు, ఎన్.ఎస్.ఎన్. రెడ్డి, రామకృష్ణ, తేజశర్మ, అశోక్ కుమార్, శివతో పాటు పలువురు భక్తులు, పురోహితులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు

## గేదెపై అటవీ జంతువు దాడి

**చిరుత పులిగా అనుమానిస్తున్న స్థానికులు**

**పాదముద్రలు సేకరించిన అటవీ శాఖాధికారులు**

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలో ఆదివారం అటవీ జంతువు సంచారం స్థానిక ప్రజలను భయాందోళనకు గురిచేసింది. చిరుతపులి గేదెపై దాడి చేసినట్లుగా, వాగు వెంబడి చిరుతపులి, పిల్ల అడుగుజాడలు కన్పించినట్లుగా స్థానికులు చెప్పున్నారు. దీంతో స్థానిక ప్రజలు వణికిపోతున్నారు. వివరాలిలా ఉన్నాయి. లక్ష్మీదేవిపల్లి మండలం ఎర్రచెలక అటవీ శాఖ బీట్ పరిధిలోని తుమ్మలగూడ సమీపంలోగల మాతివాగు గుంపు వాగు గట్టుపై ఆదివారం గేదెల కాపరి భోజ్యా గేదెలను మేపడానికి తీసుకువచ్చారు. అయితే అకస్మాత్తుగా ఒక అటవీ జంతువు వచ్చి గేదెలపై దాడి చేసి గాయపర్చడంతో సదరు గేదెల కాపరి అక్కడి నుంచి పరుగుపెట్టాడు. సమీప గ్రామంలోకి వెళ్లి అక్కడి వారికి విషయం తెలియజేయడంతో వెంటనే గ్రామస్తులు సంఘటన స్థలానికి వెళ్లి చూశారు. అప్పటికే అటవీ జంతువు అక్కడి నుంచి పారిపోగా అటవీ జంతువుతోపాటు దాని పిల్ల యొక్క పాదముద్రలు వాగులోని ఇసుకలో స్పష్టంగా కన్పించాయి. స్థానికుల సమాచారంతో ఎర్రచెలక ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ హనుమంతు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకోవడంతోపాటు వాగులో కన్పించిన పాదముద్రల కొలతలు తీసుకుని ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. అయితే గేదెపై దాడి చేసింది చిరుతపులిగా స్థానికులు భావిస్తూ భయాందోళనకు గురవుతున్నారు. అటవీ శాఖాధికారులు సేకరించిన పాదముద్రల ఆధారంగా ఆ జంతువు ఏమిటనే విషయాన్ని నిర్ధారిస్తామని చెప్పున్నారు.

# ..తల్లాడ పంచాయతీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



**స్వచ్ఛమైన నీటిని అందించడం కోసం రిజర్వాయర్ నుండి పైప్ లైన్ నిర్మాణం వారం రోజుల్లో పనులు పూర్తి చేస్తాం సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు..**

**తల్లాడ ఆగస్టు 2: ప్రభాత్ వార్త**

ఎన్నో ఏళ్లుగా తల్లాడ మేజర్ పంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యకు పుల్ స్టాప్ పడనుంది గతంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల సోర్స్ ఉంటే ట్యాంక్ లేకుండా ట్యాంక్ ఉంటే సోర్సు





లేకుండా త్రాగునీటి పథకాలు ఉండగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డ విషయం తెలిసిందే మొన్నటి వరకు నారాయణపురం గ్రామానికి వైరా రిజర్వాయర్ నీరు రాగా తల్లాడ మేజర్ పంచాయతీకి మిషన్ భగీరథ నీరు అప్పుడప్పుడు ఎరుపు రంగులో సరఫరా అయ్యే పథకానికి తల్లాడ మేజర్ పంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ముగింపు పలకనున్నారు తాజాగా వైరా రిజర్వాయర్ నుండి 8 మోటర్లు అమర్చి రోజు నారాయణపురం తో పాటు తల్లాడ కూడా స్వచ్ఛమైన నీటిని అందించడం కోసం పైప్ లైన్ నిర్మాణం పనులు ప్రారంభించారు నారాయణపురంలోని రెండు వాటర్ ట్యాంకులు తల్లాడ లోని గ్రంథాలయం వద్ద వాటర్ ట్యాంక్ ఉండగా నారాయణపురంలోని మందుల కాలనీలో ఉన్న ట్యాంక్ శిధిలావస్థకు చేరగా పైప్ లైన్ ద్వారా నారాయణపురం లోని ట్యాంకుకు తల్లాడ గ్రంథాలయం పక్కన ఉన్న ట్యాంకు కు గతంలో మిషన్ భగీరథ నీరు ఎరుపు రంగులో వస్తుండటంతో పాటు వారానికి రెండు రోజులు కూడా నీరు వచ్చే పరిస్థితి కనిపించలేదు పైప్లైన్ నిర్మాణం దాదాపు ప్రధాన రహదారి పక్కన ఉండడం రహదారి పక్కనే కేబుల్ లైన్లో ఉండడంవల్ల జెసిబి ద్వారా పనులు చేస్తుండడంతో పైపుల నిర్మాణం ప్రశ్నార్థకంగా మారింది దీంతో సమస్యకు పరిష్కారం చూపాలని ఏకైక లక్ష్యంతో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి కార్యదర్శి ఆర్ హరికృష్ణ పాలకవర్గ సభ్యులు పంచాయతీ సిబ్బంది సమన్వయంతో చర్చించి రిజర్వాయర్ నుండి తల్లాడ ట్యాంకు కు నీరు సరఫరా చేస్తే ప్రతిరోజు నీరు ట్యాంకు ద్వారా అందించవచ్చని అంగీకారానికి రావడం వెంటనే పనులు కూడా చక చక జరగనుండడంతో త్వరలోనే వైరా రిజర్వాయర్ నుండి నీటి సరఫరా చేయ ఉండడంతో తల్లాడ పట్టణ ప్రజలకు శుభవార్తగా చెప్పవచ్చు వేసవికాలంలో తాగునీటి సమస్యను ఎదుర్కోవడం తో పాలకవర్గానికి గుణపాఠంగా మారింది

**వారం రోజుల్లో పైప్లైన్ పనులు పూర్తి చేస్తాం**

**సర్పంచ్ పెరిక**

వైరా రిజర్వాయర్ నుండి నేరుగా తల్లాడ వాటర్ ట్యాంకు నీరు వచ్చే విధంగా చేపట్టిన పైప్ లైన్ నిర్మాణ పనులు వారం రోజుల్లో పూర్తిచేసి పరిష్కారం చూపుతానని సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ప్రభాత వార్త తో అన్నారు డిసెంబర్ నెలలో సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టడం ఆ వెంటనే వేసవి రావడం తల్లాడ ప్రజలకు తాగునీటి సమస్యపై కొంత ఇబ్బంది కలిగిన విషయం వాస్తవమేనని అంగీకరించారు సమస్యను అధిగమించడం కోసం వాటర్ ట్యాంకుల ద్వారా సరఫరా చేసిన పూర్తిస్థాయిలో అందించలేకపోయామని సమస్యను అధిగమించడం కోసం పాలకవర్గంతో చర్చించి ప్రణాళికలు రూపొందించుకొని పనులు కూడా వేగవంతం చేయడంతో వారం రోజుల్లో కనెక్షన్లు ఇచ్చి నీటిని రిజర్వాయర్ నుండి ట్యాంక్ కు ఎక్కించి తల్లాడ ప్రజలకు అందించడం కోసం శక్తి మేర కృషి చేయడం జరుగుతుందని నారాయణపురంలో కూడా గతంలో కొన్ని కాలనీలకు నీరు సరఫరా అయ్యేది కాదని అక్కడ కూడా శాశ్వత పరిష్కారం చూపడం జరిగిందని గుర్తు చేశారు

# కృతజ్ఞత సభకు హాజరుకండి

## ఐటీ మంత్రికి మీసేవ ఫెడరేషన్ నేతలు విజ్ఞప్తి

**తల్లాడ ఆగస్టు 2 :ప్రభాతవార్త**

తెలంగాణ మీసేవ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కృతజ్ఞతసన్మాన సభకు హాజరు కావలసిందిగా ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు తెలంగాణ మీసేవ ఫెడరేషన్ అసోసియేషన్ నేతలు కలిసి విజ్ఞప్తి చేశారు ఆదివారం మంత్రిని రాష్ట్ర అధ్యక్షుడు బైరా శంకర్ ఎండి మోహిత్ రాయల నాగేశ్వరరావు ఆర్ జె కాక కలిసి ఇచ్చిన హామీలు కొన్ని అమలు చేశారని మరికొన్ని హామీలు మిగిలి ఉన్నాయని శుక్రవారం ఒక్కరోజు తెలంగాణ వ్యాప్తంగా రెండు లక్షల ఇరవై ట్రాన్సాక్షన్లు చేసి ఐటీ శాఖకు మీసేవ ఆపరేటర్లు వన్నెతెచ్చారని ఈ సందర్భంగా మీ సేవ లలో ఆర్ఓఆర్ వన్ బి సర్వీసులు ప్రభుత్వ కార్యాలయంలో మాన్యువల్ దరఖాస్తులు స్వీకరించకుండా అర్హత కలిగిన దరఖాస్తులను మీసేవ కేంద్రాల ద్వారా స్వీకరించే విధంగా చర్యలు తీసుకోవాలని మీసేవ నిర్వాహకులు ఆపరేటర్లు మరియు కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా మీసేవ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయా లనే డిమాండ్ తో హైదరాబాదులో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తప్పక హాజరు కావాలని చేసిన విజ్ఞప్తికి మంత్రి హాజరవుతానని హామీ ఇచ్చినట్లు



నాయకులు వెల్లడించారు ఈ మేరకు మంత్రి చేత పోస్టర్ నీ ఆవిష్కరింప చేశారు

**ఖమ్మం జిల్లా అసోసియేషన్ హర్షం**

తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ నేతలు ఐటీ మంత్రిని కలిసి అభినందన సభకు హాజరుకావాలని చేసిన విజ్ఞప్తికి మంత్రి హామీ ఇచ్చినందుకు ఖమ్మం జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది రెండు లక్షల 20వేల ట్రాన్జక్షన్ల లో ఖమ్మం జిల్లా ప్రాతినిధ్యం కూడా ఎంతో ఉందని గుర్తు చేస్తూ సమావేశం ఏర్పాటు చేయడం పట్ల అభినందనలు తెలిపింది

# గ్రీన్ ఫీల్డ్ హైవేపై రోడ్డు ప్రమాదం...

**సత్తుపల్లి ఆగస్టు 2 ప్రభాతవార్త**

ఖమ్మం టూ దేవరపల్లి వైపు వెళ్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పై ఏంసూరు సమీపంలోని ఎగ్జిట్ వద్ద ఆదివారం ఉదయం గ్రానైట్ లారీని ఉల్లిపాయలు లోడుతో వెళుతున్న వ్యాను వెనుక నుండి ఢీ కొట్టడంతోఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘ టన జరిగింది. ప్రమాదం పై 108 సిబ్బం ది అందించిన సమాచారం మేరకు ఆదివారం ఉదయం ఏడున్నర గంటల ప్రాంతంలో వేంసూర్ గ్రీన్ ఫీల్డ్ టోల్ గేట్ సమీపంలో ఖమ్మం రూట్లో ముందుగా వెళుతున్న గ్రానైట్ లారీని వెనుక నుంచి ఢీ కొట్టిన ఉల్లిపాయల లోడు వ్యాన్ ఢీకొట్టిన సంఘటనలో వ్యాను ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది. ఈ వ్యాను రాజమండ్రి నుంచి హైదరాబాద్ వెళుతుండగా, గ్రానైట్ లారీ కూడా హైదరాబాద్ వెళుతుంది.ఈ క్రమంలో వెనకనుంచి ఢీకొట్టడం వల్ల వ్యాన్ ఫైర్ అయ్యిం ది. అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులు ప్రేమ్ కుమా ర్( 30) , సుఖేష్ 25 ,( 50) శాతం కాలిపో యారు. ప్రాణాలతో ఉన్న ఆ ఇద్దరు వ్యక్తులను సమాచారం అందుకున్న వేంసూర్ 108 సిబ్బం ది హటావోటీన ప్రదేశం వద్దకు వెళ్లి క్షతగాత్రు లను ప్రథమ చికిత్స చేసి సత్తుపల్లి ఏరియా హాస్పిటల్కు తరలించారు. ఇద్దరు వ్యక్తులు పరిస్థితి సీరియస్ గా ఉండటంతో మెరుగైన



వైద్యం కోసం వీరిని ఖమ్మం తరలించారు. ఈఎంటి ఎమర్జెన్సీ మెడకల్ టెక్నీషియన్ తేనేటి. మురళీకృష్ణ, పైలెట్ కోండ్రు. రవి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని ఆక్సిజన్ అందిస్తూ ఫైర్ బ్లాంకెట్ ద్వారా చల్లబరుస్తూ సమీపంలో ఉన్న ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి సత్తుపల్లిలో చేర్పించారు. షేక్. నజరుద్దీన్ , ఆలేటి. ప్రణయ్ కుమార్ , లను పలువురు అభినందించారు.

# నేరాలు-దారుణాలు

## మోటార్ సైకిల్ అదుపుతప్పి విద్యుత్ ఉద్యోగి మృతి..



**కారేపల్లి,ఆగస్టు 2: ప్రభాతవార్త**

మోటార్ సైకిల్ అదుపు తప్పి విద్యుత్ ఉద్యోగి మృతి చెందిన సంఘటన ఆదివారం ఉదయం సింగరేణి మండలంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.మండల పరిధిలోని ఎర్రబోడు కోయ గుంపుకు చెందిన వజ్జ సునీల్(35)ఖమ్మం పట్టణంలోని ఓ విద్యుత్ సబ్ స్టేషన్ లో ఆపరేటర్గా విధులు నిర్వహిస్తున్నాడు.తన స్నేహితుడు పాయం సాయి తో కలిసి పనిమీద ఎర్రబోడు నుండి కారేపల్లి వెళ్ళాడు. తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా వారు ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్ అదుపుతప్పి కింద పడ్డారు.దీంతో సునీల్ తల బండరాయికి తగలడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు.తీవ్రంగా గాయపడిన మరో యువకుడు పాయం సాయిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు ఇల్లెందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మాదారం డోలోమైట్ మైన్స్ ఉద్యోగి మృతి

**కారేపల్లి,ఆగస్టు2 ప్రభాత వార్త**



రోడ్డు ప్రమాదంలో లారీ ద్విచక్ర వాహనం ఢీకొని విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అనుబంధ సంస్థ అయిన మాదారం డోలోమైట్ మైన్స్ ఉద్యోగి మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.సింగరేణి మండల పరిధిలోని మంగలి తండా కు చెందిన తేజావత్ రాందాస్(51)డోలో మైట్ మైన్స్ లో ఉద్యోగి. సూర్యాపేట జిల్లాలో గల ఓ గ్రామంలో తమ బంధువులలో ఒకరు మృతి చెందగా మోటార్ సైకిల్ పై వెళ్లి అంత్యక్రియలలో పాల్గొని తిరిగి వస్తున్నాడు. ఖమ్మంఇల్లందు ప్రధాన రహదారి శివాయిగూడెం సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ రాందాస్ ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్ ను ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన రామదాసును స్థానికులు హుటాహుటిన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య,కుమార్తె కుమారుడు ఉండగా ఏడాది కిందట కుమారుడు మృతి చెందాడు.కొద్దికాలంలోనే తండ్రి,కొడుకులు మృతి చెందడంతో మంగళి తండా గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.రాందాస్ మృతదేహాన్ని శవ పరీక్ష కొరకు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చరికి తరలించారు.

## పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ మృతి

**ఆళ్లపల్లి 02 ఆగస్టు ప్రభాతవార్త:**



రాయపాడు పంచాయతీ గ్రామానికి చెందిన తుమ్మ రాంబాబు 33ట్రాక్టర్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం విధి నిర్వహణ లో భాగంగా కాలకృత్యాల నిమిత్తం కిన్నెరసాని వాగు వైపు వెళ్లిన రాంబాబు తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతుకులాడగా కనిపించకపోవడంతో ఆదివారం గ్రామస్తులు సహకారంతో కలిసి గాలింపు చేపట్టగా కిన్నెరసాని వాగులో రాంబాబు మృతదేహం కనిపించడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఒక్కసారిగా కన్నీరు మున్నీరు అయ్యారు. స్థానిక ఎస్సై సోమేశ్వర్ గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు ఫిట్స్ వచ్చి వాగులో పడి చనిపోయి ఉండవచ్చని గత కొంతకాలంగా ఫిట్స్ వస్తుండేదని తెలియజేశారు.మృత దేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.




# గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయం

### మొక్కలు నాటిన ఎంపీ, ఎమ్మెల్యే

**భద్రాచలం, ఆగస్టు 2( ప్రభాతవార్త ):**

భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద గ్రీన్ భద్రాద్రి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఎంపీ పోరిక బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రీన్ భద్రాద్రి సంస్థ స్థాపించి 14 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి సంవత్సరం



సుమారు 500 మొక్కలను నాటి భద్రాచలాన్ని పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న సభ్యులను అభినందించారు. పర్యావరణ పరిరక్షణలో గ్రీన్ భద్రాద్రి అందిస్తున్న సేవలు పట్టణానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. 2026-27 సంవత్సరానికి గ్రీన్ భద్రాద్రి అధ్యక్షుడిగా బత్తుల కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా భూక్య రంజిత్ నాయక్, కోశాధికారిగా ఉప్పాడ రాంప్రసాద్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. వారి నాయకత్వంలో మరిన్ని మొక్కలను నాటి, వాటిని వృక్షాలుగా పెంచి భద్రాచలాన్ని మరింత పచ్చని పట్టణంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పట్టణ ప్రముఖులు, యువ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## వరద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**



భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదివారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించారు గత రెండు రోజులుగా గోదావరి వరదలు వల్ల గంగోలు డబల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్దకు నీరు చేరింది దీంతో అధికారులు అక్కడ నివసిస్తున్న ప్రజలను పునరావాస కేంద్రానికి తరలించారు వరద తగ్గుముఖం పట్టడంతో వరద బాధితులు తమ ఇళ్లకు చేరుకొని ఇళ్లను శుభ్రపరుస్తున్నారు ఇదిలా ఉండగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు గంగోలు డబల్ బెడ్ రూమ్ లో నివాసం ఉంటున్న ప్రజలను పరామర్శించారు వారికి అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు వరద పూర్తిగా తగ్గుముఖం పట్టేదాకా పునరావాస కేంద్రంలో ఉండాలని సూచించారు అలాగే అక్కడ నిర్వహిస్తున్న శానిటేషన్ పనులను పరిశీలించారు తాత్కాలిక వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ గిరిజన దర్బార్ సకాలంలో హాజరుకావాలి: పీఓ

**భద్రావలం, ఆగస్టు 2( ప్రభాతవార్త ):**



భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో నేడు నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, గిరిజనులు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను లిఖితపూర్వకంగా సమర్పించాలని సూచించారు. సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో తప్పనిసరిగా హాజరై గిరిజనుల వినతులను స్వీకరించి, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు.

## భూక్యా భీంజీకి నివాళులు అర్పించిన మాజీమంత్రిపువ్వాడ

**రఘునాథపాలెం ప్రభాతవార్త ఆగస్టు 2:**



మండల కేంద్రంలోని పుటాని తండా గ్రామానికి చెందిన భూక్యా భీంజీ మృతిపట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వారి నివాసానికి వెళ్లి భూక్యా భీంజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు వారికి ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుండాల కృష్ణ, మాజీ సోడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మాజీ డిప్యూటీ మేయర్ భక్తుల మురళీ తదితరులు పాల్గొన్నారు.

## తులతూగే సంపదలున్నా స్నేహానికి సరిరావన్నా

### దుమ్ముగూడెంలో ఆనందోత్సాహాలతో స్నేహితుల దినోత్సవం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**



స్నేహితుల దినోత్సవాన్ని దుమ్ముగూడెం మండలంలోని అనేక గ్రామాల్లో స్నేహితులు ఆనందోత్సాహాల నడుమ ఆదివారం నిర్వహించుకున్నారు స్నేహితులు ఒకరినొకరు కలుసుకొని తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు లక్ష్మీనగరంలోని చిన్ననాటి స్నేహితులు చీరువు శ్రీహరి పిలక నరేంద్ర మద్ది అంజిరెడ్డి హిమగిరి అనే నలుగురు స్నేహితులు గత 37 సంవత్సరాలుగా లక్ష్మీనగరంలోని శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవాలయం వద్ద స్నేహితుల దినోత్సవం రోజున కలుసుకొని ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్రెండ్షిప్ బ్యాండ్లను కట్టుకుంటూ సంతోషంగా స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు తులతూగే సంపదలు ఉన్న స్నేహానికి సరి రావన్న త్యాగానికి అర్థం స్నేహం లోభానికి లొంగదు నేస్తం ప్రాణానికి ప్రాణం స్నేహం రక్తానికి రక్తం స్నేహం ధ్రువతారలా స్థిరమైనది ఈ జగతిలో విలువైనది ఈ స్నేహం ఒకటేనురా అనే ఒక కవి తెలిపిన విధంగా స్నేహితులు ఎంతో ఆనందంతో స్నేహితుల దినోత్సవాన్ని దుమ్ముగూడెం మండలంలో జరుపుకున్నారు

## కరీంనగర్ భక్తుల భక్తి కానుక

### ప్రసాదాల తయారీకి వెండి గిన్నెల సమర్పణ

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారికి కరీంనగర్‌కు చెందిన భక్తులు శ్రీ కోవెల అమర్, శ్రీ రవీందర్ కుటుంబ సభ్యులు కలిసి ప్రసాదాల తయారీ కోసం రాతి వెండి గిన్నెలను విరాళంగా అందజేశారు. మంత్రాలయ ఫ్లోరింగ్స్, విరాజ్ మార్కెటింగ్ సంస్థల ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అధికారులు దాతలను ఆశీర్వదించి, స్వామివారి ప్రసాదం అందజేసి సత్కరించారు



## భక్తి పారవశ్యంలో భద్రాచలం

### ముదిరాజ్ బజారులో బోనాల మహోత్సవం వైభవం

### “మేళతాళాల నడుమ మార్మోగిన జై మాతా నినాదాలు“

**భద్రాచలం కల్చరల్, ఆగస్టు 2( ప్రభాతవార్త ) :**



భద్రాచలంలోని ముదిరాజ్ బజారులో ఆదివారం బోనాల పండుగ అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణలో మహిళలు తలపై రంగురంగులుగా అలంకరించిన బోనాలను ఎత్తుకుని మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, జై మాతా నినాదాల మధ్య ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను సమర్పించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా, భక్తి గీతాలు, హారతులతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగలో అమ్మవారిని శక్తి స్వరూపిణిగా భావించి కుటుంబాల సుఖశాంతులు, గ్రామాల క్షేమం, ప్రజల ఆయురారోగ్యాల కోసం భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. కొత్త బియ్యంతో వండిన అన్నం, బెల్లం, పెరుగు, పసుపు, కుంకుమలతో అలంకరించిన బోనాన్ని అమ్మవారికి సమర్పించడం ఈ పండుగ విశిష్టత. మహంకాళి అమ్మవారి అనుగ్రహంతో ప్రజలపై ఉన్న కష్టాలు తొలగి, సిరిసంపదలు వెల్లివిరియాలని భక్తులు విశ్వసిస్తారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ నృత్యాలతో అలరించగా, యువకులు డప్పు వాయిద్యాలతో ఉత్సాహాన్ని నింపారు. భక్తుల రద్దీ దృష్ట్యా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేసి, ప్రసాదాల పంపిణీ నిర్వహించారు. ముదిరాజ్ బజారు ప్రాంతం మొత్తం పండుగ శోభతో కళకళలాడుతూ భక్తి, సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనంగా బోనాల వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

## ప్రజావాణికి సబ్ కలెక్టర్ పిలుపు అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి

**భద్రావలం, ఆగస్టు 2( ప్రభాతవార్త):**



భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నేడు నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల డివిజన్ అధికారులు సకాలంలో హాజరు కావాలని సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ ఆదేశించారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను లిఖితపూర్వకంగా సమర్పించాలని సూచించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖాధికారులు వెంటనే స్వీకరించి, వాటిపై సత్వర చర్యలు తీసుకునేలా చూడాలని ఆదేశించారు. డివిజన్ పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సబ్ కలెక్టర్ కోరారు

# కాంగ్రెస్ పాలనలో ఆటో డ్రైవర్ల పరిస్థితి అగమ్యగోచరం

**మాజీ మంత్రి పువ్వాడ**

**ఎన్నికల హామీలు అమలు చేయడంలో**

**కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**

**ఆటో డ్రైవర్ల సంక్షేమానికి బీఆర్ఎస్**

**ప్రభుత్వం చేసిన సేవలను**

**ప్రజలు మరువలేరు**



**రఘునాథపాలెం ప్రభాతవార్త ఆగస్టు 2:**

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని ఆటో డ్రైవర్ల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని మాజీ మంత్రి శ్రీపువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ బిఆర్ టియూ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నేటికీ అమలు నోచుకోలేదని విమర్శించారు. ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి రూ.12,000 ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చినా అధికారంలోకి వచ్చి 30 నెలలు గడిచిన ఒక్కహామీని కూడా అమలు చేయలేదని ఆరోపించారు. ఆటో డ్రైవర్లకు నిత్యం పెరుగుతున్న డీజిల్ ,పెట్రోల్, సిఎన్ జి ధరలు, విడిభాగాల ధరలు,వాహన నిర్వహణ ఖర్చులు, ఫైనాన్స్ ఈఎంఐలు, కుటుంబ పోసిన భారంతో తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వారికి భరోసా కల్పించాల్సి న సమయంలో పూర్తిగా నిరక్ష ్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారుకాంగ్రెస్ పాలనలో తెలంగాణలో అనేక మందికి ఆటో డ్రైవర్లు ఆత్మహత్యకు పాల్పడటం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఈ పరిస్థితికి ప్రభుత్వ నైతిక బాధ్యత వహించాలని, ఆటో డ్రైవర్ల కుటుంబాలకు తక్షణ సహాయం అందించడంతో పాటు శాశ్వత సంక్షేమ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ నాయకత్వంలోనే గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆటో కార్మికుల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలను అమలు చేసిందని గుర్తు చేశారు. ప్రమాద బీమా పథకం ద్వారా ప్రమాదవశాత్తు మరణించిన ఆటో డ్రైవర్ కుటుంబాలకు ఐదు లక్షల బీమా అందించి ఆర్థిక భరోసా కల్పించిందని తెలిపారు. కార్మిక వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రధాన లక్ష ్యంగా పనిచేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆటో డ్రైవర్ల కీలకపాత్ర పోషించారని, ఉద్యమంలో ముందుండి పోరాడిన వారిని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. అధికారంలోకి రావడానికి ఆటో డ్రైవర్ల ఓట్లు కోసం ఉపయోగించుకొని ఇప్పుడు వారి సమస్యలను పట్టించుకోకపోవడం దారుణమని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ, మాజీ సోడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**మాజీ మంత్రి పువ్వాడ**

**ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన**

**యువకుడికి పువ్వాడ పరామర్శ**



**ఖమ్మం వైద్య విభాగం,ఆగష్టు 2(ప్రభాత వార్త )**

అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి తదితర హామీలను అమలు చేయకుండా నిరుద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. ఆదివారం మాజీ ఎం పి నామ నాగేశ్వరావు, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్ తో కలిసి ప్రభుత్వ నిరక్ష ్యంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఖమ్మం నగరం లోని ప్రవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న వేణు ను పరామర్శించిన ఆయన, బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యువకుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరంవారు మాట్లాడుతూ.. నిరుద్యోగుల ఆశలను వమ్ము చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి జీవితాలతో చెలగాటమాడుతోందని విమర్శించారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, వారి న్యాయమైన హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. వీరితో పాటు బి ఆర్ ఎస్ నాయకులు ఆర్ జేసి కృష్ణ, పగడాల నాగరాజు,మాజీ సుడా బచ్చు విజయకుమార్, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఐ సాబ్ కోసం ఎదురుచూపు

**కొత్తగూడెం టూ టౌన్ పోలీస్**

**స్టేషన్‌కు త్వరలో శాశ్వత సీఐ**

**నియామకంపై ఆశలు**



**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 2 ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని కీలకమైన కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ప్రస్తుతం ఇన్‌చార్జ్ అధికారితోనే పరిపాలన కొనసాగుతోంది. గత కొంతకాలంగా శాశ్వత సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నియామకం జరగకపోవడంతో, త్వరలోనే పూర్తిస్థాయి అధికారిని నియమిస్తారనే ఆశాభావం స్థానికుల్లో వ్యక్తమవుతోంది. జిల్లా కేంద్రంలోని ప్రధాన పోలీస్ స్టేషన్లలో కీలకమైన టూ టౌన్ స్టేషన్ ఒకటి. వ్యాపార, విద్యా, నివాస ప్రాంతాలకు భద్రత కల్పించే కీలక పరిధి కావడం, శాశ్వత సీఐ నియామకం జరిగితే పరిపాలన మరింత వేగవంతమవుతుందని స్థానికుల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టణంలోని ప్రధాన వ్యాపార ప్రాంతాలు, విద్యాసంస్థలు, నివాస ప్రాంతాలు ఉండటంతో ఇక్కడ పోలీసింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. ప్రజల ఫిర్యాదుల స్వీకరణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, నేరాల నివారణ వంటి కార్యక్రమాలు యథా విధిగా కొనసాగుతున్నప్పటికీ, శాశ్వత సీఐ నియామకం జరిగితే పరిపాలనా వ్యవహారాలు మరింత సమర్థవం తంగా సాగుతాయని స్థానికులు అభిప్రాయవ డుతున్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్న నేపథ్యంలో, టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు కూడా త్వరలోనే పూర్తిస్థాయి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను నియమిస్తారని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




# గోదావరి వరద బాధితులు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

**బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్**

**సహ వ్యవస్థాపక ఉపాధ్యక్షుడు కణితి రాజు**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**



గత వారం రోజులుగా ఎగువ రాష్ట్రాల్లో కురిసిన అధిక వర్షాలు గోదావరి వరదల కారణంగా దుమ్ముగూడెం మండలంలో ముంపునకు గురైన గ్రామాల ప్రజలు ఆరోగ్య పరిరక్షణ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపక ఉపాధ్యక్షుడు కణితి రాజు ఆదివారం ఒక ప్రకటనలో ప్రజలకువిజ్ఞప్తి చేశారువరదల అనంతరం కలుషితమైన నీరు అపరిశుభ్రమైన పరిసరాల వల్ల డయేరియా టైఫాయిడ్, వైరల్ జ్వరాలు చర్మవ్యాధులు దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు ప్రజలు తాగునీటిని తప్పనిసరిగా మరిగించి లేదా శుద్ధి చేసి మాత్రమే వినియోగించాలని వేడి, తాజాగా తయారు చేసిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. చిన్నపిల్లలు గర్భిణీలు వృద్ధుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రత పాటించాలని దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు జ్వరం విరేచనాలు వాంతులు ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రి లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారుప్రజలు వరద ప్రభావంతో భయాందోళనలకు గురికాకుండా అధికారులు వైద్య సిబ్బంది సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని కణితి రాజు విజ్ఞప్తి చేశారు సామాజిక సేవే లక్ష ్యంగా పనిచేస్తున్న బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ వరద ప్రభావిత గ్రామాల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు అవసరమైన సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారుప్రజల ఆరోగ్య రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పరిశుభ్రత సురక్షి తమైన తాగునీరు సమయానికి వైద్య సేవలు తీసుకోవడం ద్వారా వరదల అనంతరం వ్యాపించే వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నేరడలో ఘనంగా శ్రీ గుర్జు మైసమ్మ తల్లి బోనాలు

**చింతకాని ప్రభాతవార్త**

చింతకాని మండలం నేరడ గ్రామంలో శ్రీ గుర్జు మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సంప్రదాయబద్ధంగా బోనాలు తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. బోనాల కార్యక్రమంతో గ్రామమంతా భక్తి వాతావరణం నెలకొంది. డప్పు చప్పుళ్లు, పాటలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు, షేక్ దస్తగిరి, మట్టా రవి, కాటిరాల మహేష్, కేతిబోయిన పుల్లయ్య, మట్టా నరేష్, బండి నాగేష్, గన్నారపు అప్పారావు, పులిపాటి వెంకన్న, పగిళ్లపల్లి శంకర్, పగిళ్లపల్లి ఉప్పలయ్య, తాటికొండ పుల్లాచారి, పులిపాటి ఉపేంద్ర, అన్నపురెడ్డి పుల్లయ్య, దెయ్యాల సాయి, పులిపాటి భద్రయ్య, పగిళ్లపల్లి రాములు, మట్టా విధిబాబు, కోట చిన్నబచ్చులు, కోట వీరయ్య, షేక్ పఠాన్, సొందు షేక్, చిమ్మపూడి సొందు, సుబ్బారావు పాల్గొన్నారు.






# విద్యార్థుల విజయానికి చేయూతగా కొల్లి ఫౌండేషన్

**జిల్లా కేంద్ర గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాల విరాళం**

**కల్పనా చౌదరి సేవలు అభినందనీయం:**

**కార్పొరేషన్ మేయర్ గణేష్**

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్



ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, ప్రముఖ దాత కల్పనా చౌదరి ఆర్థిక సహకారంతో, కొల్లి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రూప్లా నాయక్ గారు జిల్లా కేంద్ర గ్రంథాలయానికి రూ.7,000 విలువైన పోటీ పరీక్షల పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గ్రంథాలయ అభివృద్ధికి చైర్మన్ పసుపులేటి వీరబాబు గారు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. అలాగే నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు నిరంతరం అండగా నిలుస్తూ, సమాజ సేవలో ముందుండే దాత శ్రీమతి కల్పనా చౌదరి గారి సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. వారి సహకారం వల్ల అనేక మంది విద్యార్థులు పోటీ పరీక్షలకు మెరుగ్గా సిద్ధమయ్యే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్-2 గ్రంథపాలకురాలు లలిత కుమారి, గ్రంథాలయ సిబ్బంది జి. మణి, మృదుల, విద్యార్థినీ-విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మేయర్‌కు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జేపీసీ నాయకులు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త:



ఫ్రెండ్‌షిప్‌డే సందర్భంగా బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో మేయర్‌ను జేపీసీ చైర్మన్ బానోత్ వీరు నాయక్, గౌరవ సలహాదారులు రమేష్ రాథోడ్, నాయకులు కాన్షీరామ్, గుగులోత్ శంకర్, బానోత్ రమేష్, డాక్టర్ వెంకట్, జగన్‌లు కలిసి ఫ్రెండ్‌షిప్ బ్యాండ్ కట్టారు. ఈ సందర్భంగా మేయర్ గణేష్ మాట్లాడుతూ... అన్ని బంధాల్లోకెల్లా స్నేహబంధం అనేది చాలా గొప్పదని అన్నారు. ఒకరి నుండి ఇంకొకరు ఏమీ ఆశించకుండా నిస్వార్థంగా ఒకరినొకరు అర్థం చేసుకుని అన్ని వేళలా సహాయ సహకారాలందించుకుంటూ అండగా నిలుస్తారన్నారు. స్నేహితుల మధ్య మనస్పర్థలకు తావులేదని చెప్పారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సభను విజయవంతం చేయాలి:

**ఎల్‌హెచ్‌పీఎస్**

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ మాట్లాడారు. ఆగస్టు 9న కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ (గిరిజన) దినోత్సవ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గోర్ బోలీ భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని, ఎస్టీ రిజర్వేషన్లను జనాభా నిష్పత్తి మేరకు 14 శాతానికి పెంచాలని, తెలంగాణ 10 శాతం ఎస్టీ రిజర్వేషన్‌ను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని, దేశవ్యాప్తంగా బంజారాలను ఒకే ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే తండాలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించి తండా డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని, పోడు, లావాణి, సీలింగ్ భూములకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో ఐదో షెడ్యూల్ ప్రకారం ఎస్టీలకు 100 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతుల నాయక్, హరి నాయక్, నెహ్రూ నాయక్, వైరా ఇన్‌చార్జి నాగేశ్వరరావు, రాందాస్ నాయక్, కిషన్ నాయక్, సీతారాం నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రాసన మహోత్సవంలో పాల్గొన్న డాక్టర్ ఎడవల్లి కృష్ణ దంపతులు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త:



కొత్తగూడెం కార్పొరేషన్ రామవరంలోని ఎస్‌సీసీఎల్ కమ్యూనిటీ హాల్‌లో గులాం మతీన్-శరణ్య దంపతుల కుమార్తె అన్నప్రాసన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎడవల్లి కృష్ణ, సుశీల దంపతులు హాజరై చిన్నారిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బంధుమిత్రులు, ఆహ్వానితులు పాల్గొన్నారు.

## చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో శ్రీరామ హృదయ కలశం ప్రత్యేక పూజలు

**పూజల్లో పాల్గొన్న 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి**

పాల్వంచ టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త:



శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో శ్రీరామ హృదయ కలశంతో పాత పాల్వంచలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకకళ్యాణార్థం చేసే పూజలను ఆదివారం పూజారులు కందాల ఆనందకుమారాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజలు అనంతరం విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించారు. పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. దేవాలయం నూతన ఇ.ఓగా బాధ్యతలు స్వీకరించిన విజయలక్ష్మి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. పాత పాల్వంచలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి నూతన కార్యనిర్వాహణాధికారిగా విజయలక్ష్మి ని బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం దేవాలయంలో నూతన ఇ.ఓ ను పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి శాలువా, బోకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ కార్పొరేటర్ చెరుకూరి భాగ్యలక్ష్మి, పావని నాగరాజు, కిలారి సుజాత, కంచర్ల విమల, పుల్లారెడ్డి మరియు భక్తులు పాల్గొన్నారు.



## పలు రిటైర్మెంట్ ఫంక్షన్స్ లో పాల్గొన్న కొత్వాల

పాల్వంచ టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త:



పాల్వంచ కే.టీ.పీ.ఎస్ లో ఇటీవల పదవీ విరమణ పొందిన పలువురు ఉద్యోగులు ఏర్పాటు చేసిన ఫంక్షన్ లో డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలదేవి దంపతులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కే.టీ.పీ.ఎస్ 7వ దశలో 2 గ్రేడ్ ఫోర్ మెన్ గా పనిచేస్తున్న సయ్యద్ యాకూబ్ ఇటీవల పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఫంక్షన్ లో కొత్వాల దంపతులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కే.టీ.పీ.ఎస్ 7వ దశలో 1 గ్రేడ్ ఫోర్ మెన్ గా పనిచేస్తున్న సముద్రాల రాంబాబు ఇటీవల పదవి విరమణ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఫంక్షన్ లో కొత్వాల దంపతులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. 4వ డివిజన్ కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి, కే.టీ.పీ.ఎస్ లోని వివిధ కార్మికుల సంఘాల నాయకులు, సభ్యులు, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్, బూసి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలంపాడులో ఘనంగా బోనాలు

**నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా వెళ్లిన మహిళలు**

ములకలపల్లి, ఆగస్టు 2 (ప్రభాతవార్త): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండల పరిధిలోని ముత్యాలంపాడు గ్రామంలో ఆషాఢమాస బోనాల వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని గ్రామానికి చెందిన మహిళలు, ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో బోనాలను సిద్ధం చేశారు. సింగారించుకున్న బోనాలను శిరస్సుపై ధరించి, డప్పు వాయిద్యాలు, సంప్రదాయ నృత్యాల నడుమ ఊరేగింపుగా గ్రామ వీధుల గుండా వెళ్లారు. అనంతరం శ్రీ ముత్యాలమ్మ తల్లికి బోనాలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కుంజా జగన్, కారం వంశీ,మడకం లలిత, అడపా పద్మ, మడివి నాగలక్ష్మి, కణితి సునీత, మడకం భాయమ్మ, చిట్టెమ్మ, పొడియం సుమలత, గ్రామ మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కామేపల్లి సొసైటీ కార్యదర్శి గాదె నాగయ్య సేవలు ప్రశంసనీయం

**కామేపల్లి, ఆగస్టు 2 ప్రభాత వార్త:**

కామేపల్లి సొసైటీ కార్యదర్శి గాదె నాగయ్య సేవలు ప్రశం సనీయమని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ బాబు అన్నారు. కామేపల్లి మండలం ముచ్చర్ల వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన సొసైటీ కార్యదర్శి గాదె నాగయ్య పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని నాగయ్య సుజాత దంపతులను శాలువా కప్పి పూలమాలల తో ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. నాగయ్య సొసైటీ ద్వారా రైతులకు అందించిన సేవలు ఎన్నటికీ మరువలేని వని అన్నారు. నాగయ్యను ఆదర్శంగా తీసుకొని ఇతర



ఉద్యోగులు పనిచేయాలని పిలుపుని చ్చారు. మంచికి మారుపేరు, అన్నదాతల సేవకు నిలువెత్తు నిదర్శనం గాదె నాగయ్య అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ వేణు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, తాళ్ల గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు నల్లమోతు వెంకట నరసయ్య, కొత్త లింగాల, పాత లింగాల గ్రామ కమిటీల ప్రతినిధులు పాల్గొని నాగయ్యను ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించడం జరిగింది. అదే విధంగా నాగయ్య దంపతులను కామేపల్లి గ్రామస్తులు, మండల ప్రజలు, రైతులు, సొసైటీ సిబ్బంది, సొసైటీ పాలకవర్గ సభ్యులు, బంధుమిత్రులు, అధికారులు, ఉద్యోగులు, సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, మాజీ సొసైటీ చైర్మన్ తీర్థాల చిదంబరావు, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు, సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి రాము నాగయ్యను ఘనంగా సన్మానించడం జరిగింది.

# జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

**కొనిజర్ల ఆగస్టు 02 ప్రభాత వార్త:**

మండల పరిధిలో రామ నర్సయ్య నగర్ గ్రామంలో సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్ కొనిజర్ల మండల కమిటీ సమావేశం వడ్డే సత్యం అధ్యక్షతన ఆదివారం నాడు జరిగింది . ఈ సమావేశానికి సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి సివైపుల్లయ్య హాజరై మాట్లాడుతూ .. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల ప్రభావంతో రైతన్నలు ఎదుర్కొంటున్న సంక్షోభం రోజురోజుకు తీవ్రమవుతుందని. రైతు వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలలో హామీల మేరకు వృద్ధాప్యం. వితంతు తదితర సామాజిక భద్రత పెన్షన్లు తక్షణమే పెంచాలని వ్యవసాయ కూలీలు. ఆటో కార్మికులకు





ప్రకటించిన పెన్షన్ వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను ఏబిసిడిలుగా గుర్తించాలని. వారికి పెన్షన్ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించియాలని. నీట్ పేపర్ లీకేజీ పై ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర జరిగిన విద్యార్థి ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులపై వేధింపు కేసులు అక్రమ కేసులు అరెస్టులను నిలిపివేయాలని. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం పంటల కు చట్టబద్ధమైన గిట్టుబాటు ధర వ్యవసాయ రంగంలో కార్పొరేట్ జోక్యాన్ని అరికట్టాలని. తదితర డిమాండ్ల సాధన కోసం ఎస్కేయం ఆధ్వర్యంలో ఆగస్టు 10 జైలు బరువు కార్యక్రమంలో రైతులు వ్యవసాయ కూలీలు కార్మికులు, పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గండమల రామయ్య ,వైరా డివిజన్ కార్యదర్శి ఎస్కె లాల్మియా ,అఖిలభారత ఐక్య రైతు సంఘం వైరా డివిజన్ కార్యదర్శి పాశం అప్పారావు, కొనిజర్ల మండల కార్యదర్శి తడకమళ్ళ సీతారాములు, మండల నాయకులు చింతల వెంకటేశ్వర్లు, గోగుల సోములు, రాపోలు కృష్ణ, గండికోట లక్ష్మణ్, గుగులోత్ శివ, మేడికొండలరావు ,కోయడ లక్ష్మీనారాయణ, తడకమళ్ళ వెంకన్న ,గండికోట బాబు, గోగుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# వనమా విశ్వేశ్వరరావు ను పరామర్శించిన మాజీ ఎంపీ నామ

**వైరా టౌన్ ఆగస్టు 2 (ప్రభాతవార్త)**

బీఆర్ఎస్ జిల్లా నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందిన అనంతరం స్వగృహానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ పార్లమెంట్ సభ్యుడు నామ నాగేశ్వరరావు ఆదివారం వైరాలోని ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఈ సందర్భంగా వనమా విశ్వేశ్వరరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న నామ నాగేశ్వరరావు, ఆయన త్వరగా పూర్తిగా కోలుకుని ప్రజా, సామాజిక కార్యక్రమాల్లో మళ్లీ చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి ధైర్యం చెప్పారు. కొణతాలపల్లి సుబ్బారావు ని పరామ ర్శఅనంతరం వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డులో ఉన్న



కొణతాలపల్లి సుబ్బారావు నివాసానికి వెళ్లి సుబ్బారావుని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిష త్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు, మాజీ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు, మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి, మాదినేని దుర్గాప్రసాద్, వనమా చిన్ని, భాదవత్ బాలాజీ, పెరుమాళ్ల కృష్ణమూర్తి, మిట్టపల్లి సత్యంబాబు, తిరుపతి శ్రీను, నుకల వాసు, నుకల ప్రసాద్, వజినేపల్లి చక్రవర్తి, కారేపల్లి రామకృష్ణ, రంగా సింహాద్రి, బాలాజీ, కొమ్మూరి కనకరత్నం, వేముల శివకృష్ణ, గుజ్జర్లపూడి దేవరాజు, యూఎస్‌కే ఖాసిం వెంకటేశ్వరరావు, గజ్జల కృష్ణమూర్తి, ఖాజా సైదులు, కొణతాలపల్లి సుజిత్, దరా క్రిష్ణా, కిషోర్ కేశ శ్రీనివాసరావు, నాళ్ల గంగాధర్, కాజా ప్రవీణ్ కుమార్, కోడుమూరు రవి, ఏదునురి శ్రీనివాసరావు, మెరంపుడి ప్రసాద్, వల్లభి శ్రీనివాసరావు, నంబూరి రామారావు, మాదినేని లక్ష్మణ్, కోడుమూరు మోహన్, అకుల రాజు ఏలూరు నరసింహారావు, అదూరి ప్రేమ్, నార్వనేని నారాయణ, మాలోజి రాజేష్, కొలగాని దేవరాజు, తెల్లాకుల శ్రీనివాసరావు, ముచ్చింతల కృష్ణా, కోలకాని నాగేశ్వరరావు, పాగి నాగార్జున, యంగ్రాతి గోపాలరావు, ముదిగొండ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాలతో దిగిరాక తప్పదు

**కారేపల్లి ఆగస్టు 2 ప్రభాతవార్త :**

ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరించే ఈ పాలక ప్రభుత్వాలైన ఉద్యమాలతో దిగిరాల తప్పదని ,నైతిక విలువలతో ప్రజా సమస్యపై పోరాడిన నికార్సైన కమ్యూనిస్టు ఎర్రబెల్లి లక్ష్మయ్య అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం గుంపెల్లగూడెంలో సిపిఎం సీనియర్ నాయకులు అమరజీవి ఎర్రబెల్లి లక్ష్మయ్య సంస్మరణ సభ తుమ్మోజు రామ్మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ ఎర్రజెండాను భుజాన మోసి తన కడవరకు చివరకు తన దేహం పై కప్పుకొని వెళ్లిన ఎర్రబెల్లి లక్ష్మయ్య జీవితం ధన్యమని కొనియాడారు. పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలో పడవేసిన ప్రధాని నరేంద్రమోడీ కి విద్యార్థులు గట్టి బుద్ధి చెప్పారన్నారు. విద్యార్థులపై పోలీసులు తో నిర్బంధకాండ ప్రయోగించి, ఉద్యమంపై దుష్ప్రచారం చేయించారన్నారు. విద్యార్థుల ఉద్యమంతో దిగిరాక తప్పని మోడీ విద్యాశాఖ మంత్రి ని రాజీనామా చేయించారన్నారు





# పెద్ద లక్ష్మయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

**కారేపల్లి ఆగస్టు 2 ప్రభాతవార్త**

సింగరేణి మండలం గుంపెల్ల గూడెం గ్రామానికి చెందిన సీనియర్ సిపిఎం నాయకులు ఎర్రబెల్లి పెద్ద లక్ష్మయ్య మృతి చెందగా ఆదివారం వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ దశదిన కర్మలకు హాజరై చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సూరపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రామ్మూర్తి నాయక్, పెద్దబోయిన ఉమాశంకర్ .ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు, కృష్ణవేణి, సర్పంచు హనుమంతరావు, సర్పంచ్ ఇస్లావత్ రాజు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్య రంజిత్ కుమార్, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన గోపాల్ రెడ్డి



**కామేపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం మర్రిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దేవేండ్ల నాగేశ్వరరావు సుభద్ర దంపతుల కుమారుడు వేదాన్ష్, కుమార్తె వేదశ్రీలను తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఆశీర్వదించారు. ఆదివారం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొని గోపాల్ రెడ్డి చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ర్నారెడ్డి జగన్నాథరెడ్డి, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, జిల్లా నాయకులు మద్దినేని రమేష్ బాబు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ వేణు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రెడబోతు గోపి రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, నల్లమోతు వెంకట నరసయ్య, కొత్త లింగాల, పాత లింగాల గ్రామ కాంగ్రెస్ కమిటీ లు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది.

# హక్కుల సాధన కోసం మాలలు ఐక్యంగా ఉద్యమించాలి

**కామేపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

హక్కుల సాధన కోసం మాలలు ఐక్యంగా ఉద్యమించాలని హైకోర్టు అడ్వకేట్ పల్లా రాజశేఖర్, అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవి, మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షులు గుంతేటి వీరభద్రం, మంచాల నాగరాజు పిలుపునిచ్చారు. ఆదివారం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మాలల న్యాయ పోరాట సభలో వారు పాల్గొని ప్రసంగించా రు. ఎస్సీ వర్గీకరణను వెంటనే రద్దుచేసి సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం వాస్తవ లబ్ధిదారుల వివరాల ఆధారంగా ఆర్థికంగా అభివృద్ధి చెందిన వారిని ఒక గ్రూపుగా వెనకబడిన వారిని మరో గ్రూపుగా వర్గీకరించి ఎస్సీల్లో 59 కులాలకు న్యాయం చేయాలని కోరారు. ఎన్నికల ముందు చేవెళ్ల సభలో కాంగ్రెస్ పెద్దలు చేసిన ఎస్సీ, ఎస్టీ చేవెళ్ల డిక్లరేషన్ లోని హామీలను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని సూచిం చారు. అంబేద్కర్ అభయ హస్తం పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సాయం అందించాలని, ప్రభుత్వ కాంట్రాక్టు పనుల్లో ఎస్సీలకు 18 శాతం వాటా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్పొరేషన్ కి సంవత్సరానికి 750 కోట్ల రూపాయల చొప్పున నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో ఎస్సీ గురుకుల పాఠశాల ఏర్పాటు చేసి గ్రాడ్యుయేషన్ పీజీ చదివే ఎస్సీ విద్యార్థులకు ఉచిత వసతి కల్పించాలని కోరారు. వీటిని ప్రభుత్వం వెంటనే అమలు చేయకుంటే తెలంగాణ ఎడ్యుకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తం గా నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో టీం కన్వీనర్ దాసరి రమేష్, తెలంగాణ ఎడ్యుకేట్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు రిటైర్డ్ జిఎం శనగ వెంకటేశ్వర్లు, బరగడి దేవాదానం, కో కన్వీనర్లు శెట్టి కమలాకర్, బూర్గుల కమలాకర్, గడ్డం రాగన్ బాబు, శనగ స్వామి, పంతగాని రాజశేఖర్ మేడిపల్లి లక్ష్మయ్య పాల్గొన్నారు.

# టమాటా పేరుతో టోపీ




**కూరగాయలపై భారీ దోపిడీ?**

**రూ.10 టమాటాతో ఆకర్షణ...**

**మిగిలిన కూరగాయలపై అధిక ధరల వసూళ్లపై ప్రజల ఆగ్రహం**

**టమాటా ఒక్కటే చౌక... మిగిలినవన్నీ రూ.80 పైనే!**

**టమాటా కొనాలంటే ఇతర కూరగాయలు కూడా కొనాల్సిందేననే ఫిర్యాదులు**

**ప్రతి దుకాణం వద్ద ధరల పట్టిక తప్పనిసరి చేయాలని డిమాండ్**

**జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక విచారణ చేపట్టాలని ప్రజల విజ్ఞప్తి**

ఇల్లందు, ప్రభాతవార్త:

ఇల్లందు నూతన వెజిటేబుల్ మార్కెట్‌లో కూరగాయల ధరల విషయంలో వ్యాపారులు అమలు చేస్తున్న వ్యాపార విధానాలపై వినియోగదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కిలో టమాటాను కేవలం రూ.10కే విక్రయిస్తున్నామని ప్రచారం చేస్తూ వినియోగదారులను మార్కెట్‌కు ఆకర్షిస్తున్న వ్యాపారులు, అదే సమయంలో ఇతర కూరగాయలపై అధిక ధరలు వసూలు చేస్తూ ప్రజలను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. టమాటా ఆఫర్‌తో వినియోగదారుల ఆకర్షటమాటా చౌకగా లభిస్తోందన్న ప్రచారంతో మార్కెట్‌కు వచ్చే వినియోగదారులకు, ఇతర కూరగాయలు కూడా కొనుగోలు చేసినప్పుడే టమాటా విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు వెలువడుతున్నాయి. టమాటా మాత్రమే కొనుగోలు చేయాలనుకునే వారికి నిరాకరిస్తున్నారనే ఆరోపణలు వినియోగదారుల్లో అసంతృప్తిని కలిగిస్తున్నాయి.ఇతర కూరగాయలపై రెండింతలు, మూడింతల ధరలు?స్థానిక రిటైల్ మార్కెట్లలో కిలో బెండకాయ రూ.40 వరకు విక్రయిస్తుండగా, నూతన వెజిటేబుల్ మార్కెట్‌లో అదే బెండకాయను రూ.80 వరకు విక్రయిస్తున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. ఇదే తరహాలో మరికొన్ని కూరగాయలను రెండింతలు, మూడింతలు, కొన్నిచోట్ల ఐదు నుంచి ఆరు రెట్లు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపిస్తున్నారు.రైతు నష్టపోతున్నాడు... వినియోగదారుడు మోస పోతున్నాడురైతుల నుంచి తక్కువ ధరలకు కూరగాయలను కొనుగోలు చేసి, వినియోగదారులకు అధిక ధరలకు విక్రయించడం వల్ల రైతుకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో పాటు, ప్రజలు కూడా అధిక ధరలు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరల పట్టికలు తప్పనిసరి చేయాలిమార్కెట్‌లోని ప్రతి దుకాణం వద్ద ఆ రోజు అమల్లో ఉన్న కూరగాయల ధరలను స్పష్టంగా ప్రదర్శించే ధరల పట్టికలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఏ కూరగాయ ఎంత ధరకు విక్రయిస్తున్నారో పారదర్శకంగా తెలియజేస్తే అక్రమ ధరల వసూళ్లకు అడ్డుకట్ట పడుతుందని అభిప్రాయపడుతున్నారు. సంయుక్త తనిఖీలు నిర్వహించాలని డిమాండ్జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఇల్లందు మున్సిపల్ కమిషనర్, తూనికలుకొలతల శాఖ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, వినియోగదారుల పరిరక్షణ శాఖ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. కొనుగోలు ధరలు, విక్రయ ధరలు, నిల్వలు, బిల్లులు, వ్యాపార లావాదేవీలను పరిశీలించి అక్రమాలు ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలను మభ్యపెట్టే ఆఫర్లపై విచారణ జరగాలిటమాటా ధర పేరుతో ప్రజలను ఆకర్షించి, ఇతర కూరగాయలపై అధిక ధరలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు. టమాటా ఆఫర్లకే పరిమితం కాకుండా మొత్తం కూరగాయల ధరల వ్యవస్థపై విచారణ జరిపి వినియోగదారుల హక్కులను పరిరక్షి ంచాలని కోరుతున్నారు.జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించాలిఇల్లందు ప్రజలను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న ధరల దోపిడీపై జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి, మార్కెట్‌లో పారదర్శక ధరల విధానం అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలు నిర్ధారణ అయితే సంబంధిత వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అప్పుల భారంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు..?

**బిల్లులు పడక అప్పు పుట్టక ఆదిలోనే ఉన్న దైన్యం..**

**ఇండ్లు పూర్తయి నెలలు గడుస్తున్నా బిల్లులు రాక ఇక్కట్లు..**

**వడ్డీలు పెరుగుతున్నాయని ఆవేదన..**

**పెండింగ్ బిల్లులు మంజూరు చేసి ఆదుకోవాలని లబ్ధిదారులు వేడుకోలు**





కొణిజర్ల ఆగస్టు 02ప్రభాతవార్త

తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇండ్లు లేని ప్రతి పేదవాడు గౌరవంగా జీవించాలని, వారికోసం నాణ్యమైన నివాస గృహం కట్టించి ఇవ్వాలనే గొప్ప సదుద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లకు అంకురార్పణ చేసి, ఆ దిశగా అద్భుతమైన ముందడుగులు వేసి రాష్ట్రంలో ఉన్న దాదాపు అన్ని గ్రామాల్లో ఉన్న పేద ప్రజల గుర్తించి మొదటి విడత ఇండ్లు మంజూరు చేసి, చేయూత నందించింది. కాగా ఇట్టి ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు, ప్రభుత్వ సహాయా నికి తోడు, అదనంగా వడ్డీలకు తెచ్చి ఇండ్లు పూర్తి చేసుకోవడం జరిగింది, దాంతోపాటు మరికొందరు లబ్ధిదారుల కుటుంబ నేపథ్యం అత్యంత పేదరికం కావడం అప్పు పుట్టని దైన్యం కి తోడు, సకాలంలో ప్రభుత్వం బిల్లులు పడక ఇంకా ఆదిలోనే నిర్మాణ దశలో ఉండటం గమనార్హం. ఇదిలా ఉండగా మొదటి విడత ఇందిరమ్మ లబ్ధిదారుల్లో దాదాపు సగం మందికి పైగా ఇండ్లు పూర్తయి, చివరి బిల్లు పడక నెలలు గడుస్తున్న దుస్థితి దాపరించడంతో. అప్పు తెచ్చిన కాడ వడ్డీలు భారమై,ఇండ్లు తాకట్టు పెట్టుకునే పరిస్థితి దాపురించిందని కొనిజర్ల మండల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆందోళనతో ఆవేదన చెందుతున్నారు. మరోపక్క ఇదే ఇండ్ల లబ్ధిదారులు కట్టిన ఇండ్లకు ప్రభుత్వ సహాయానికి తోడు మరో నాలుగైదు లక్షల రూపాయలు అదనపు ఖర్చు కావడంతో ,అప్పులు తెచ్చుకొని మరీ ఇండ్లు కట్టుకోవడంతో,భారమై కట్టిన ఇండ్లు కూడా ప్రైవేట్ ఫైనాన్స్ బ్యాంకుల వారికి తాకట్టు పెట్టి మరీ,అధిక వడ్డీకి లోన్లు తీసుకొవడం జరుగుతుంది. వివరాల్లోకి వెళితే కొనిజర్ల మండలంలో మొదటి విడతగా మొత్తం 652 మంది లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది.కాగా వారిలో 373 మంది సకాలంలో పూర్తి చేసుకుని నాలుగైదు నెలలు గడుస్తున్నా చివరి బిల్లుకు మోక్షం లేకపోవడంతో లబ్ధిదారులు ఆయా గ్రామాల పంచాయతీ అధికారుల చుట్టూ రోజులు తరబడి ప్రదక్షిణలు చేస్తున్నా పట్టించుకో వటం లేదని, అప్పులిచ్చినోళ్లు వడ్డీ పెరుగుతుం దని చెప్పి ఒత్తిడి చేస్తున్నారని చెప్తూ ఉండగా, మిగిలిన వారికి కూడా సకాలం లో బిల్లులు పడక, మరోపక్క అప్పు ఇచ్చే నాథుడు లేక, నిర్మాణదశలో ఉన్న దుస్థితి దాపరించిందని. లబ్ధిదారులు ఆందోళన చెందుతూ వాపోతున్నారు. ఇట్టి విషయమై సంబంధిత అధికారులు, ప్రజా పాలకులు దృష్టి సారించి, తక్షణమే ఇందిరమ్మ ఇండ్లకు పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించి ఆదుకోవాలని లబ్ధిదారులు వేడుకుంటున్నారు.

**ఎవరికీ పడలేదు... ఏఈ భూక్యా పవన్ కుమార్**

ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ బిల్లుల విషయమై స్థానిక కొనిజర్ల మండల హౌసింగ్ ఏఈ భూక్య పవన్ కుమార్ ను వార్త ప్రతినిధి వివరణ కోరగా.. ఇందిరమ్మ ఇండ్లు పూర్తిస్థాయిలో కట్టుకున్న వారెవరికి ఫైనల్ బిల్లులు ప్రభుత్వం నుండి పడలేదని, మిగతా పెండింగ్లో ఉన్న ఇండ్ల లబ్ధిదారులకు కూడా అదే పరిస్థితని తెలిపారు.

# ప్రజా ప్రభుత్వంలో యువత బలిదానాలు



**అమలు గాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్**

**సామాన్యులకు అధికారం జనసేనతోనే సాధ్యం**

**జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలే లక్ష్యం**

**గడల శ్రీనివాసరావు**

దమ్మపేట రూరల్ ఆగస్టు 2 ప్రభాతవార్త

ప్రజా పాలనలో యువత బలిదానాలు పెరిగాయని, అమలు గాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని తెలంగాణ జనసేన పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గడల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం వినాయక ఫంక్షన్ హాల్ లో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.కె రెహమాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అశ్వరావుపేట నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా మందలపల్లి నుంచి దమ్మపేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జనసేన పార్టీ జెండా ఆవిష్కరించారు. తదుపరి జరిగిన సమావేశంలో అధికారం రెండు పార్టీల చేతుల్లోనే నలుగుతుందని, జనసేన పార్టీ తెలంగాణలో ప్రత్యన్మయం కావాలన్నారు. ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నియోజకవర్గంలో మధిర మండలంలో 28 ఏళ్ల నిరుద్యోగ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడని, అలాగే యువతకు ఉద్యోగాలు రాక ఆత్మ బలిదానాలు చేసుకుంటున్నారు.రూ :2500/ మహిళలకు ఇస్తానని వాళ్లని మోసం చేసిందని, ఆటో డ్రైవర్లకు రూ : 12000/ ఇస్తామని వారిని మోసం చేసిందన్నారు. ప్రజలకు అమలు గాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందన్నారు. అలాగే రానున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో జనసేన పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందన్నారు.ఇప్పుడు తెలంగాణలో జనసేన పార్టీకి అవకాశం వచ్చిందని పవన్ కళ్యాణ్ పై తమ అభిమానాన్ని ఓటుగా మలచాలని పిలుపునిచ్చారు.జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని తెలిపారు. రెండున్నర సంవత్సరాలు బాగా ఆలోచించి తన ఆశయాలకు దగ్గరగా ఉన్న సేవా దృక్పథం కలిగిన జనసేన పార్టీలో చేరానని తెలిపారు. అనంతరం గత పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులను, గెలిచిన అభ్యర్థులను సన్మానించారు. కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డేగల రాము, గత అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన ముయ్యబోయిన ఉమాదేవి, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, అశ్వారావుపేట, మండల అధ్యక్షులు ప్రవీణ్, వినోద్ కుమార్, పసుపులేటి కిషోర్, రాము యాదవ్, మిరియాల రామకృష్ణ, జంగాల చంద్రశేఖర్, దాసరోజు సరిత రామారావు, నల్లగట్ల సత్యంబాబు, జగన్, శ్యామ్ నాయుడు,నాగేంద్రబాబు పాల్గొన్నారు.

రోగులు ఫుల్.. డాక్టర్ నిల్

మందులు కొరతతో అందని వైద్యం

పడకేసిన ప్రభుత్వ వైద్యశాల

సూది ఉంటే మందు లేదు..... మందు ఉంటే సూది లేదు

లక్షలలో వేతనం.... వైద్యం శూన్యం

డెంగ్యూ మలేరియా సమయంలో ఆరోగ్య కేంద్రంలో నిలిచిపోయిన మందులు

42 గ్రామాల ఆదివాసిల ప్రాణాలతో చెలగాటం

జిల్లాలో వరుస దుర్ఘటనలతో బెంబేలెత్తుతున్న ఆదివాసులు

అధికారుల నిర్లక్ష్యమా! ఉన్నత ప్రభుత్వ వైద్యశాఖ నిర్లక్ష్యమా!

కలెక్టర్ సారు.. మా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించండి : ఆదివాసుల వేడుకోలు

# ఇక్కడ వైద్యం అందదు





**ఆళ్లపల్లి, ప్రభాతవార్త:**

'ప్రభుత్వ వైద్యశాలలను కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా తీర్చిదిద్దుతాం. వైద్య పరీక్షల నుంచి అన్ని రకాల మందులను ఉచితంగా అందుబాటులో ఉంచి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఒక వైపు ప్రభుత్వం చెప్తుంటే మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో డాక్టర్లు, మందులు అందుబాటులో లేక ప్రజలకు వైద్యం దూరమవుతుందని ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు డాక్టర్ల నియామకం లేకపోవడంతో డాక్టర్ల కుర్చీలు కాలిగా దర్శనమిస్తున్నాయని ఆసుపత్రికి అనారోగ్యంతో వచ్చే వారికి కిందిస్థాయి వైద్య సిబ్బంది వైద్యం చేయవలసి వస్తుందని వారికి ప్రాథమిక వైద్య పరీక్షలు మాత్రమే జరిపి , రోగం నిర్ధారించాక మందులు మాత్రం ప్రైవేట్ మెడికల్ షాపులలో తీసుకోమని సిఫార్సు చేస్తున్నారు. సరైన వైద్యం అందించకుండా ఆదివాసీల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆదివాసి నాయకులు ఆవేదన చేస్తున్నారు. మండల కేంద్రంలో 42 ఆదివాసీ గ్రామాలకు ఉన్నది ఒకే ఒక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. సుమారు 20 కిలోమీటర్ల నుంచి ఆదివాసి ప్రజలు ఏ రోగం వచ్చిన మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను ఆశ్రయిస్తారు కానీ ఆ ప్రభుత్వ వైద్యశాలలో మందులు ఉంటే సూది ఉండదు సూది ఉంటే మందులు ఉండవు అనే చందంగా మారింది. ప్రాథమిక వైద్యశాలకు వెళ్లాలంటే వామ్మో ప్రభుత్వ వైద్యశాలకా? అక్కడ అయితే నా ప్రాణాలే పోతాయి అనే విధంగా భయపడాల్సి వస్తుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అసలే వర్షాకాలం దోమలు ఎక్కువ వృద్ధి చెందుతాయి విష జ్వరాలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులతో పాటు చర్మ వ్యాధులు వ్యాప్తించేందుతున్న తరుణంలో కిలోమీటర్ల దూరం నుండి ప్రాణాలు అరచేతిలో పట్టుకొని రోగంతో వచ్చినటువంటి రోగులకు నామమత్రపు చికిత్స చేస్తే ఏమి ఉపయోగం. రోగానికి తగ్గ మందులు లేని వైద్యం నామమాత్రపు చికిత్స చేస్తే రోగం అధికమించి ఆదివాసి ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశం ఉన్నదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగం వచ్చినటువంటి వారు గత్యంతరం లేని పరిస్థితిలో వెను తిరిగి మండలంలో ఉన్న ఆర్ఎంపి వైద్యుల దగ్గరకు వెళ్లే పరిస్థితి నెలకొన్నది. ఈ ప్రాథమిక వైద్యశాలలో లక్షల జీతాలు ఇస్తూ ప్రభుత్వ అధికారులు సిబ్బంది ఉంటే సరిపోతుందా కనీసం ఈ ఆసుపత్రిలో చిన్నపిల్లలకు దగ్గు టానిక్ , సిరప్ లు అందుబాటులో లేవు. వర్షాకాలం సమయంలో వాతావరణ పరిస్థితులను బట్టి వచ్చే చర్మవాదులు దురద గజ్జి లాంటివి వస్తుంటాయని కనీసం ఆయింట్ మెంట్స్ కూడా లేకపోవటం ,ఏవిల్ ఇంజక్షన్స్,టీటి ఇంజక్షన్స్ కనీసం గ్యాస్ ట్రబుల్ కు సంబంధించిన మందులు కూడా కూడా లేవని వాంతులు విరోచనాలు అయినా వాటికి సంబంధించిన మందులు లేకపోవడం ఎన్నో కిలోమీటర్ల నుంచి ఈ ఆస్పత్రి నమ్ముకొని జబ్బుతోవస్తే నామమాత్ర చికిత్స తో ఆదివాని ప్రాణాలను గాలిలో కలిపినట్టేనని రోగులు వాపోతున్నారు. ఈ ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లకు, సిబ్బందికి తప్ప వచ్చే రోగులకు ఉపయోగపడదని ఈ ప్రభుత్వ వైద్యశాలను నమ్ముకొని వస్తే ప్రాణాల మీదకు తెచ్చుకోవడమేనని ఆవేదన చెందుతున్నారు. గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి ప్రభుత్వ వైద్యశాలలో రోగులు సంఖ్యను పరిశీలించండని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంత ఆదర్శంగా నిలబడింది అనేది అర్థం అవుతుందని మండిపడుతున్నారు. ఇటీవల గుండాల ఆసుపత్రిలో ఆరోగ్యంగా ప్రసవం కోసం వచ్చిన 20 ఏళ్ల ఆదివాసి మహిళ (కుంజా వనజ) మరియు ఆమె నవజాత శిశువు ఇద్దరూ మరణించిన ఘటన నుంచి తేరుకోక ముందే జిల్లా కేంద్రంలోని శిశు సంరక్షణ కేంద్రంలో ఒక గర్భిణీ వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో నిలబడే ప్రసవించడం, ఆ సమయంలో శిశువు కిందపడి తలకు గాయమవ్వడం తీవ్ర కలకలం సృష్టించింది. ఆళ్ళపల్లి మండల పరిధిలోనూ ఒక నిండు గర్భిణీకి ఆసుపత్రికి వెళ్లే మార్గమధ్యంలో పురిటినొప్పులు ఎక్కువవడంతో 108 అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవం జరగడం వంటి వరస ఘటనలతో ఆదివాసి ప్రాంతాల్లోని గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం పై భయాం దోళనలు అలుముకుంటున్నాయని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి.ప్రభుత్వ ఆసుపత్రిలో బదిలీల పై వచ్చిన డాక్టర్లు , వైద్య సిబ్బందిని వివిధ కారణాలతో డిప్యూటీషన్లు ఇచ్చి జిల్లా అధికారులు ఇతర ప్రాంతాలకు పంపించడం ముమ్మాటికి ప్రభుత్వ నిరక్ష్యమ్లేనని వైద్యశాలలో డాక్టర్ లేక వ్యవస్థ అంతా కుంటి పడ్డదని ఆరోపిస్తున్నారు. ఇదే కాక ప్రాథమిక వైద్యశాల 12 గంటల వరకే పరిమితం ఉన్న గత ఎన్నో సంవత్స రాలుగా 24 గంటల డ్యూటీల వారీగా వేసుకొని ప్రజల కు ఎప్పుడూ అందుబాటులోనే ఉండి చికిత్స అందించే వారని ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకే రోగులకు చికిత్స అందిస్తున్నారని వైద్యుల పర్యవేక్షణలో ఉన్న రోగులను సైతం 4 గంటలు దాటక ఆసుపత్రి మూసి వేసి ఇతర ఆసుపతులకి సిఫార్సు చేస్తున్నారు అని ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయని. ఆదివాసులు ప్రభుత్వ వైద్యశా లపై నమ్మకాలు పోగొట్టుకో వాల్సిన పరిస్థితి ఏర్పడిందని దయచేసి మా ఆదివా సులు గోడును విని తక్షణమే ప్రభుత్వ వైద్యా ధికారి ప్రభుత్వ వైద్యశాలలో మందులను పాత పద్ధతిలో డ్యూటీలు వారీగా 24 గంటలు పని దినాలలో ఉంచా లని అసలే వర్షాకాలం రైతులు రాత్రి పగలనకుండా పంట చేనులకు వెళ్లి పనులు చేసుకుంటారని విష పురుగులు కానీ ప్రమాదవశాస్తూ ఏదైనా అయితే అందుబాటులో ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్లు సిబ్బంది లేకపోవడంతో ప్రాణాలు పోయే పరిస్థితి ఉంటుందని పేద ప్రజల ప్రాణాలతో ప్రభుత్వం జిల్లా అధికారులు ఆదివాసి ప్రాణాలతో చెలగాటమాడవద్దని నష్టపోయేది ఆదివాసి ప్రాణాలేనని తక్షణమే మా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించాలని పేదలకు మంచి వైద్యం అందించేలా చూడాలని ప్రభుత్వ వైద్యశాలలో మందులు కొరత లేకుండా చేయాలని ఆదివాసి గిరిజన ప్రజలు చేతులు జోడించి కోరుతున్నామని అన్నారు.

---

## న్యాయవాదులు, సిబ్బందికి క్రికెట్ పోటీలు



**ప్రారంభించిన జిల్లా జడ్జి జి. ప్రేమలత**

**రుద్రంపూర్, ఆగస్టు 2 ప్రభాతవార్త**

స్వాతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని న్యాయవాదులు, జ్యూడిషల్ ఆఫీసర్స్ స్టాఫ్ లు కలసి క్రికెట్ పోటీలు ఆదివారం రుద్రంపూర్ పాల లచ్చుమ్మ గ్రౌండ్ (జయశంకర్ స్టేడియం) లో జరిగాయి. ఈ పోటీలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత టాస్ వేసి ప్రారంభించారు. మొత్తం 3 టీంలు (జ్యూడిషల్ ఒక టిమ్, న్యాయవాదులు 2 టీం లు) గా ఏర్పడి నారు. మొదట జ్యూడిషల్ టీం, న్యాయవాదుల బి టీం మ్యాచ్ అడగా న్యాయవాదుల బి టీం పై జ్యూడిషల్ టీం గెలిచి ఫైనల్ కి వెళ్ళింది. ఫైనల్ లో న్యాయవాదుల ఏ టీమ్ తో ఆడింది. ముందుగా టాస్ గెలిచి న న్యాయవాదుల ఏ టీమ్ బ్యాటింగ్ చేసి 12 ఓవర్లలో 97 పరుగులు 7 వికెట్స్ కోల్పోయి చేసింది. 98 పరుగుల లక్షంతో బ్యాటింగ్ కి దిగిన జ్యూడిషల్ టీమ్ నిర్ణిత 12 ఓవర్లలో 74 రన్స్ కె ఆలౌట్ అయి ఓడిపోయింది. జ్యూడిషల్ టీమ్ కెప్టెన్ గా న్యాయమూర్తి బి. రవికుమార్, న్యాయవాదుల కెప్టెన్ గా న్యాయవాదుల సంఘం స్పోర్ట్స్ సెక్రటరీ బిదేవదాస్ వ్యవహారించారు..ముందుగా జిల్లాప్రదన న్యాయమూర్తి జి. ప్రేమలత టాస్ వేసి పోటీలను ప్రారంభిచారు. ఈ కార్యక్రంలో న్యాయమూర్తి వినాయకుమార్, న్యాయవాదుల సన్నఘ అధ్యక్షుడు ఎం. కిరణ్కుమార్, ప్రధాన కార్యదర్శి మహేష్ గడిపెల్లి,కార్యవర్గ సభ్యులు జి. నాగరాజు న్యాయవాదులు రమేశకుమార్ మక్కాడ్, భాగం మాధవరావు, ఏ. రాంప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

---

## పెద్దమ్మగుడిలో భక్తుల రద్దీ..

**అమ్మవారికి బోనాలు సమర్పించిన భక్తులు**





**పాల్వంచ,ఆగస్టు 2, ప్రభాత వార్త:**

పాల్వంచ మండలం కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవ స్థానం (పెద్దమ్మగుడి)లో ఆదివారం భక్తుల రద్దీ నెల కొంది. ఆదివారం కావడంతో జిల్లా నలుమూల లతో పాటు పరిసర గ్రామా లు, ఇతర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించు కున్నారు. ఆలయ ప్రాంగణం ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారి ఆశీస్సులు కోరుతూ భక్తులు బోనాలు సమర్పించడంతో పాటు ఒడిబియ్యం, చీరలు,కనుములు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.అలాగే తలనీలాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణ లోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారికి అభిషేకాలు నిర్వహించగా, అన్నప్రాశనలు, వాహన పూజలు కూడా భక్తుల సమక్షంలో జరి గాయి. దర్శనం అనంతరం భక్తు లు తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శ నానికి క్యూలైన్లు, ఉచిత పులి హోర ప్రసాద వితరణ, తాగునీటి సౌకర్యం తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్య నిర్వా హణాధికారి ఎ. విజయ్ కుమార్ పర్యవేక్షించారు. దీంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చెయ్యాలి



**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 02:**

ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో ప్రతి ఒక్క ఆదివాసి పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆదివాసి సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాలని ఆదివాసి జేఏసీ అధ్యక్షులు కల్లూరి నరసింహారావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఆదివాసి భవన్ వేదికగా అశ్వాపురం ఆదివాసి జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించిన నేపథ్యంలో వారు మాట్లాడుతూ రానున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమం ఆగస్టు 9 నాడు ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసులు పండుగలా జరుపుకోవడం ఆనవాయితీ అని,అదే క్రమంలో అశ్వాపురం మండల కేంద్రంలో ప్రతి ఏడాది ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలతో నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.ఆదివాసి తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు తంగేళ్ల భద్రయ్య మాట్లాడుతూ ప్రతి ఏడాది లానే ఈ ఏడాది కార్యక్రమం జరుగుతుందని మండలంలోని ఆదివాసి యువత ప్రతి గ్రామం నుండి భారీగా పాల్గొనాలని ఆదివాసి భాష సంస్కృతి, సంప్రదాయం పట్ల యువతకు మక్కువ చూపాలని మన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు వ్యక్తిగత బాధ్యతగా నడుచుకుంటే మనం జరుపుకునే ఇలాంటి ఉత్సవాలకు నిజమైన అర్థం చేకూరుతుందని అక్షర జ్ఞానం లేని ఆనాటి పోరాట పటిమను ఐక్యతను గుర్తు చేశారు.జేఏసీ పెద్దలు మాట్లాడుతూ కార్యక్రమం శాంతియుతంగా ప్రతి గ్రామంలో ఆదివాసి జెండా ఎగురవేయాలని జాతీయ అస్తిత్వం కోసం అందరు అంకిత భావంతో ముందుకు సాగాలని జల్ జంగిల్ జమీన్ నినాదానికి నిదర్శనంగా యువత ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు, హెచ్.డబ్ల్యూ.పి.యం ఉద్యోగి మాడె కోటేశ్వరరావు,మండల అధ్యక్షులు తెల్లం శ్రీను, జేఏసీ పెద్దలు బండ్ల మునేశ్వరరావు,చావ ముత్తయ్య,చింత వెంకటేశ్వర్లు,ఇర్ప వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ కాజ్ సొసైటీ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ.



**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 02**

:అశ్వాపురం మండలంలోని మారుమూల అటవీ ప్రాంతమైన మనుబోతులగూడెం ఆదివాసీ గిరిజన గ్రామంలో లిటిల్ కాజ్ సొసైటీ (ఎన్జిఒ) ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 100 గిరిజన కుటుంబాలకు దుస్తులు,వంట సామాన్లు, అలాగే చిన్నారులకు ఆటబొమ్మలు పంపిణీ చేశారు.అనంతరం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో లిటిల్ కాజ్ సొసైటీ సంస్థ డైరెక్టర్ నిదానపల్లి ప్రసాద్ మాట్లాడుతూ, వర్షాకాలంలో ఎక్కువగా వ్యాపించే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాగునీటిని తప్పనిసరిగా మరిగించి లేదా శుద్ధి చేసి ఉపయోగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,దోమల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,జ్వరం, దగ్గు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ఆయన తెలిపారు.వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ పడిగ నారాయణ,ఎనిక శివాజీ, గ్రామ పెద్దలు, గ్రామస్థులు మరియు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## గోరింటాకు, స్నేహితుల దినోత్సవ వేడుకలు....

**.... కోదాడ, ఆగస్టు 2, ప్రభాతవార్త:**

సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం అధ్యక్షురాలు గరిణే ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో ఆషాఢ మాస గోరింటాకు వేడుకలు,స్నేహితుల దినోత్సవ సంబరాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వర్తక సంఘం భవనంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మహిళలంతా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## సింగరేణికి పీకేఓసీ 2 డిప్ సైడ్ గనిని కేటాయించాలి



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 02:**

మణుగూరు ఏరియా పీకేఓసీ 2 డిప్ సైడ్ గనిని సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో మణుగూరులో మహాధర్నా నిర్వహించారు. ఐఎన్టీయూసీ సెంట్రల్ సీనియర్ ఉపాధ్యక్షుడు సీ.త్యాగరాజన్, మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల చరిత్ర, అనుభవజ్ఞులైన సిబ్బంది, అధునాతన యంత్రాలు కలిగిన సింగరేణికి ఈ గనిని ఇవ్వడం వల్ల సంస్థతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. అలాగే జెన్కో సంస్థ సింగరేణికి చెల్లించాల్సిన రూ.56,000 కోట్ల బకాయిలను వెంటనే ఇప్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. పీకే ఓసీ 2 డిప్ సైడ్ గనిని కేటాయించకపోతే మణుగూరు మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని ఏరియా జీ ఎం దుర్గం రామచందర్ కు వినతిపత్రం అందజేయగా, సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు గట్టయ్య, అబ్దుల్ రావూఫ్, సుబ్రహ్మణ్యం నాయుడు, జీవరత్నం, వివిధ ఫిట్ సెక్రటరీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## .స్నేహితుల దినోత్సవం రోజు మిత్రుడికి చేయూత

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 02;**



స్నేహానికి కులం,మతం, ఆర్థిక భేదాలు ఉండవని మరోసారి నిరూపిస్తూ అశ్వాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 201011 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్ సి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు స్నేహితుల దినోత్సవం సందర్భంగా అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తమ సహ విద్యార్థికి ఆర్థిక సహాయం అందించి ఆదర్శంగా నిలిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న తమ సహ విద్యార్థి కలేటి రమేష్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న స్నేహితులు తురుమలగూడెం తండాలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.కలేటి రమేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20,000 నగదును అందజేశారు. ఆపదలో అండగా నిలిచిన తమ సహచరుల మానవత్వానికి కుటుంబ సభ్యులు అభినందిస్తూ, సహాయం చేసిన ప్రతి మిత్రుడికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. స్నేహం అనేది కేవలం జ్ఞాపకాల్లోనే కాకుండా అవసర సమయంలో ఒకరికొకరు తోడుగా నిలవడంలోనే నిజమైన విలువ ఉంటుందని 201011 ఎస్ఎస్సీ బ్యాచ్ మిత్రులు తమ చర్యతో చాటిచెప్పారని ప్రశంసించారు.

## సర్పంచుల సంఘం నూతన కమిటీ ఎన్నిక.

**పినపాక, ప్రభాత వార్త, ఆగస్టు 02.**



మండల సర్పంచుల సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు.జగ్గారం గ్రామపంచాయతీ వద్ద జరిగిన నూతన కమిటీ ఎన్నికలో సంఘం అధ్యక్షులుగా తోగూడెం సర్పంచ్ పూనెం వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పినపాక సర్పంచ్ అలివేలు,ప్రధాన కార్యదర్శిగా మల్లారం సర్పంచ్ ఇర్ప సాంబశివరావు, కార్యదర్శిగా దుగ్నేపల్లి సర్పంచ్ గుండారపు కిరణ్,కోశాధికారిగా పాండురంగాపురం సర్పంచ్ ఈసంభవతి ఎన్నికయ్యారు.వివిధ హోదాలకు మిగతా కార్యవర్గ సభ్యులను ఎన్నుకుని నూతన కమిటీని ప్రకటించారు. కార్యక్రమంలో పినపాక మండలంలోని 23 గ్రామ పంచాయతీల సర్పంచులు పాల్గొన్నారు.




## సిపిఐ ప్రజా చైతన్య యాత్ర ను జయప్రదం చేయాలి




**మణుగూరు, ప్రభాతవార్త ఆగస్టు 02:**

ఈ నెల 6వ తేదీ నుండి ప్రారంభమయ్యే సిపిఐ ప్రజా చైతన్య యాత్రలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి పిలుపునిచ్చారు. ఆయన ఆదివారం మణుగూరు సిపిఐ పార్టీ కార్యాలయంలో ఎస్కె సర్వర్ అధ్యక్షతన జరిగిన పట్టణ కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, రైతుకార్మిక సమస్యలు, విద్యుత్‌వైద్య రంగాల సంక్షోభం, మహిళల భద్రత మరియు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏ దూళ్ల బయ్యారం నుండి 6వ తేదీన ప్రారంభమయ్యే ఈ యాత్ర 12వ తేదీ వరకు 7 రోజుల పాటు సాగుతుందన్నారు. ఈ యాత్రలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. మణుగూరులో జరిగే బైక్ ర్యాలీని, జన సమీకరణను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం యాత్ర వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సమావేశంల మున్నా లక్ష్మీకుమారి, దుర్గాల సుధాకర్, జక్కుల రాజబాబు, జంగం మోహన్ రావు, ఎడారి రమేష్, గద్దం వెంకటేశ్వర్లు, వేర్పుల నరేష్, తోట రమేష్, చింతల దశరథం, పులిగిల్ల రమేష్, కొత్తపల్లి సీతారాములు, నూనావత్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రేగాను వెంటనే అరెస్ట్ చేయాలి



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు02**

:యువతిని లైంగికంగా, మానసికంగా వేధించిన నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును వెంటనే అరెస్ట్ చేసి, ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని మణుగూరు మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య డిమాండ్ చేశారు. ఆదివారం మణుగూరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మహిళా కాంగ్రెస్ సమావేశంలో ఆమె మాట్లాడారు.యూట్యూబ్ ఛానల్ పెట్టిస్తానని నమ్మించి యువతిని లైంగికంగా వేధించడం, వీడియోలు తీసి బెదిరింపులకు గురిచేయడం అత్యంత నీచమైన చర్య అని మండిపడ్డారు. ఇక నియోజకవర్గంలో తిరగనివ్వమని, మహిళల భద్రత కోసం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రేగా కాంతారావును అడ్డుకుంటామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో బోగినేని వరలక్ష్మి, చప్పిడి మాధురి, కొలిపాక రమ, వేముల స్వరూప, అందాల శ్యామల, కుంచె పద్మ, కుమ్మరికుంట్ల మోనిక, ఒడెల రాధిక, మద్రం లక్ష్మి, షేక్ నసీం పర్వీన్, ఇస్లావత్ ద్వాలి, బత్తుల సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కాళీమాత బోనాల వేడుకలు

**ఇల్లందు అర్బన్, ఆగస్టు 2, ప్రభాతవార్త:**

ఇల్లందు పట్టణంలోని 2వ వార్డు ఇల్లందులపాడులో శ్రీ కాళీమాత బోనాల పండుగ ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, డప్పు వాయిద్యాలు, పోతురాజుల విన్యాసాలు, అమ్మవారి జైజైధ్వానాలతో ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కోరం లక్ష్మి, దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మడుగు సామామూర్తి సతీమణి మడుగు వెంకటలక్ష్మి బోనాలను తలపై మోసుకొని అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, ఇల్లందు పట్టణ అభివృద్ధి, ప్రజల ఆయురారోగ్యాల కోసం అమ్మవారిని ప్రార్థించారు. భక్తులతో కిటకిటలాడిన ఆలయ





ప్రాంగణంబోనాల పండుగ సందర్భంగా మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. పోతురాజుల విన్యాసాలు, సాంప్రదాయ డప్పు వాయిద్యాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పలువురు నాయకులు, భక్తుల పాల్గొనడంఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన సేవకుడు రమేష్, ఆలయ పూజారి ఓం భాయ్, 15వ వార్డు కౌన్సిలర్ రాధాబాయి సుదర్శన్ కోరి, 2వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.డి. యాకూబ్, కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి నేలమర్రి నాగరాజు, దొడ్డ బాబీ, మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి రత్తారపు మల్లేశ్వరి, సాతెళ్ల యాదగిరి, కొత్తపల్లి నవతేజ, చింతలచెరువు సింహాద్రి (సుమంత్), కొండపల్లి సంపత్, మేకల శ్యామ్ మాదిగ, అందే భరత్, కూతురు రవి, పసునూరి సాంబయ్య, బోయ రమేష్, బోశాల దుర్గారావు, ఎస్బీఐ ఉద్యోగి బోశాల శశాంక్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.




## మద్రాసు తండా జిపిలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలం మద్రాస్ తండా గ్రామపంచాయతీ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం ఉమా సురేందర్ స్థానిక సర్పంచ్ గ్రామ ప్రజలతో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మద్రాస్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ మాలోత్ గంగ్లీ ఉప సర్పంచ్ జరుకుల లింగ కార్యకర్తలు భద్రం, సాదు, దస్రు, రాజేష్ కిషన్, లాల్చన్, తదితరులు పాల్గొన్నారు

# వర్షాకాల ఇబ్బందులకు చెక్

## పాదచారులకు ఊరటనిచ్చిన అభివృద్ధి పనులు.

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 02:**

అశ్వాపురం లోని ఎమిలి పబ్లిక్ స్కూల్, పరిసర గృహ సముదాయాల, ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ఉన్న అంతర్గత రహదారులకు వెట్ మిక్స్‌తో రహదారి నిర్మాణం చేపట్టిన గ్రామ సర్పంచ్ సదర్ లాల్ ను ఆ ప్రాంత నివాసితులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఎన్నో రోజులుగా వర్షాకాలంలో బురద, నీటి నిల్వల కారణంగా నడవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న



ప్రజలకు ఈ రహదారి నిర్మాణం ఎంతో ఉపశమనం కలిగించిందని వారు తెలిపారు. గతంలో కూడా అభివృద్ధి పనులు చేపట్టగా, అప్పటి నుంచి ఇప్పటివరకు గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న సర్పంచ్ సదర్ లాల్, ఉపసర్పంచ్ తుళ్ళూరి ప్రకాష్ కృషి ప్రశంసనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సదర్ లాల్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి కాలనీకి మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని, ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. రోడ్డు నిర్మాణంతో పాఠశాల విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, పాదచారులు ఇకపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా రాకపోకలు సాగించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేక దృష్టితో తమ సమస్యను పరిష్కరించినందుకు నివాసితులు ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్ సదర్ లాల్‌కు, ఉప సర్పంచ్ తుళ్ళూరి ప్రకాష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యోగికి ఘన సన్మానం



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

కోయగూడెం ఓసి లో ఎలక్ట్రిషన్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న నాగ శేషు బదిలీపై సెంట్రల్ గవర్నమెంట్ కంపెనీ నైవేల్ లిమిటెడ్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ ప్రమోషన్ పై వెళుతున్న సందర్భంగా వారి తోటి ఉద్యోగులు సహచరులు పూలమాలతో సన్మానించి సాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు సింగరేణి ఉద్యోగులు సందర్భంగా తన కష్టానికి తగిన ప్రతిఫలం తగ్గడంతో ఎంతో సంతోషంగా ఉందని నైవేద్య కంపెనీ ఇంజనీర్ గా రావడం ఆషామాసి కాదు అని భవిష్యత్తులో మీరు మరిన్ని అత్యున్నత పదవులు శిఖరాలను అధిరోహించి ఎల్లవేళలా సంతోషంగా ఉండాలని అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో పి ఈ చిన్నయ్య ఇంజనీర్లు అశోక్ రాము ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ భూక్య నాగేశ్వరావు, రమణ సత్యనారాయణ కొంగర వెంకటేశ్వర్లు బాసు చుడుగు నరసింహా రెడ్డి నాగేశ్వరరావు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌లో సత్తా చాటిన గురుకుల విద్యార్థులు

**కూసుమంచి , ఆగస్టు 2 (ప్రభాతవార్త ) :**

జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో కూసుమంచి బాలుర గురుకుల విద్యార్థులు సత్తా చాటినట్లు ప్రిన్సిపాల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అసోసియేషన్ అథ్లెటిక్స్ పోటీల్లో యం.జె.పి. బీసీ గురుకుల బాలుర పాఠశాల, కూసుమంచి విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులు ఆగస్టు 7న హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థుల వివరాలు...ఏ నాగరాజు (10వ తరగతి) అండర్ 18 విభాగంలో 100 మీటర్లు, 200 మీటర్లు, లాంగ్ జంప్ విభాగాల్లో పాల్గొని మూడు ఈవెంట్లలోనూ జిల్లా ప్రథమ స్థానం



సాధించాడు. అండర్ 14 విభాగంలో కె. యశ్వంత్ (8వ తరగతి) 2వ స్థానం, అండర్ 12 లాంగ్ జంప్‌లో డి. వరుణ్ 2వ స్థానం, అండర్ 10 లాంగ్ జంప్‌లో జె. హర్షిత్ ప్రథమ స్థానం, వై. నవదీప్ 2వ స్థానం, 60 మీటర్ల పరుగుపందెంలో ఎస్. లవణ్ కుమార్ ప్రథమ స్థానం, సి.హెచ్. బన్ని బంగారం 2వ స్థానం సాధించి పాఠశాల ఖ్యాతిని ఇనుమడింపజేశారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఆర్‌సిఓ సీహెచ్. రాంబాబు, పాఠశాల ప్రిన్సిపాల్ పేరబోయిన మల్లయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఏటీపీ జి. నాగ ప్రేమలత, ఫిఈటిలు నర్సింహ, భాస్కర్, వార్డెన్ టి.వి. నర్సింహారావు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది హృదయపూర్వక అభినందనలు తెలియజేసి, రాష్ట్రస్థాయిలో కూడా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## శాకాంబరి రూపంలో దర్శనమిచ్చిన కోట మైసమ్మ

**కారేపల్లి ఆగస్టు 2 ప్రభాతవార్త**

ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల కోట మైసమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం ఆషాడ మాస సందర్భంగా శాకాంబరి రూపంలో కోట మైసమ్మ తల్లి భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు పండ్లు తో చేసిన అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ ప్రాంతంలో కోరిన కోరికలు తీర్చే కోట మైసమ్మగా పేరుగాంచిన ఆలయానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చారు. ఉదయం నుండి ఆలయానికి భారీ సంఖ్యలో భక్తుల తరలివచ్చి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఆలయ పూజారి కైలాస్ శర్మ అత్యంత భక్తి శ్రద్ధలతో గోనామాత్ర పూజలు చేశారు భక్తులకు శాకాంబరి విశిష్టత గురించి వివరిస్తూ. శాకాంబరి అమ్మవారు దుర్గాదేవి యొక్క ఒక అవతారమని. భూమిపై కరువు, ఆహార కొరత ఏర్పడినప్పుడు జీవులను రక్షించడానికి దుర్గాదేవి శాకాంబరి రూపాన్ని ధరించారన్నారు. పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, ఆకుకూరలు మరియు సమస్త వృక్షసంపదకు అధిష్ఠాన దేవత. అమ్మవారు అన్నారు. శాకాంబరి దేవి అనుగ్రహం వల్లే భూమిపై ఆహారం, నీరు సమృద్ధిగా లభిస్తున్నాయని ప్రజల విశ్వసిస్తారు. అని తెలిపారు. అందుకే శాకాంబరి నవరాత్రుల్లో అమ్మవారిని ప్రత్యేకంగా ఆరాధిస్తారన్నారు.

## గొల్లపూడి విజయలక్ష్మి దశదిన కర్మ

**.ఏన్కూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని నాచారం గ్రామ శాఖ కార్యదర్శి గొల్లపూడి శివకృష్ణ..తల్లి గొల్లపూడి విజయలక్ష్మి ఇటీవల ఆరో గ్యంతో మరణించారు. ఆదివారం జరిగిన విజయలక్ష్మి దశదిశ కర్మ కార్యక్రమానికి బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ నా యకులు బాదావవత్తు బాలాజీ హాజరై దివంగత విజయలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విజయలక్ష్మి ఆత్మకు శాంతి చేకూరాలని..ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి..

ఆమె కుటుంబా నికి ఆయన మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్యా బాలాజీ, నాచారం గ్రామ శాఖ అధ్య క్షుడు కడియాల నాగేశ్వరరావు, చీదర వినోద్ కుమార్, ఎస్.కె. షరీఫ్ ఉద్దీన్, ఎస్.కె. కాసిం, బ్రహ్మయ్య, పెంటి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నాం

**అభివృద్ధి పనులకు శంకుస్థాపనలో ఎమ్మెల్యే జారె**

**దమ్మపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త:**

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. ఆదివారం దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలో పర్యటించి హలో శుభోదయం కార్యక్రమంలో భాగంగా రూ.1.10 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణం, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు శంకుస్థాపనలు, అభివృద్ధి పనులను



ప్రారంభోత్సవాలు చేశారు. ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ వీధుల్లో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, అలాగే ప్రజలందరికీ ఉపయోగపడేలా నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

ఈ క్రమంలో ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ... "ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ దమ్మపేటను మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందించే నిధులను సమర్థవంతంగా వినియోగించి, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే దిశగా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీరస్వామి స్ఫూర్తితో ఉద్యమించాలి

**సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం మారాయిగూడెం గ్రామపంచాయతీ భీమవరం గ్రామంలో మరాయిగూడెం మాజీ ఉపసర్పంచ్ సిపిఎం పార్టీ మండల నాయకుడు సోయం వీరస్వామి నాలుగవ వర్ధంతి సభ ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగింది తొలుత సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు సరియం కోటేశ్వరరావు సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు వీరస్వామి స్థూపానికి చిత్రపటానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మర్మం చంద్రయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మాజీ శాఖ కార్యదర్శి అవక సత్యం అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ సోయం వీరస్వామి పోరాటాల వీరుడు వారి స్ఫూర్తితో నేటితరం యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు మారాయిగూడెం ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో ఉప సర్పంచ్ గా




పనిచేసే అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండి పనిచేసిన మహా నాయకుడు అని గుర్తు చేశారు అదేవిధంగా పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని పోలవరం దొడ్డిదారి సర్వే ఆపాలని 2007 జనవరి 29న జరిగిన సిపిఎం పార్టీ పోరాటంలో పాల్గొని 15 సంవత్సరాలు కోర్టు వాయిదాలకు తిరిగి ఆ తర్వాత అనారోగ్యంతో 2022 ఆగస్టు రెండో తేదీన మరణించడం జరిగిందన్నారు ఆయన బ్రతికున్నంత వరకు ఈ ప్రాంతంలో త్రాగునీరు సాగునీరు విద్య వైద్యం కోసం రోడ్డు లేని గ్రామాలకు రోడ్డు వెయ్యాలని కరెంటు లేని గ్రామాలకు కరెంటు వేయాలని అనేకసార్లు ఆనాటి ఎమ్మెల్యే సున్నం రాజయ్య కు గుర్తు చేసి అనేక సమస్యలు పరిష్కారం కోసం పనిచేసిన మహా నేత వీరస్వామి అని గుర్తు చేశారు అంతే కాకుండా 201516 సంవత్సరాల కాలంలో భీమవరం గ్రామానికి త్రీ ఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించడంలో తన ముందుండి పనిచేశారని అటువంటి నాయకుడు లేకపోవడం సిపిఎం పార్టీకి వారి కుటుంబానికి తీరని లోటుగా ఉందని అందుకని నేటి తరం యువతరం వారి స్ఫూర్తితో అడుగుజాడల్లో పని చేయాలని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య పార్టీ మండల కమిటీ సభ్యులు సరియం కోటేశ్వరరావు వీరస్వామి సతీమణి మండల కమిటీ సభ్యురాలు సోయం నాగమణి శాఖ కార్యదర్శి కోడి వీరస్వామి, వార్డు మెంబర్ సోయం శ్యామల పటేల్ సోయం ముత్తయ్య మచ్చా చిన్న మారయ్య మాజీ వార్డ్ మెంబర్ వెంకటరమణ సోందే అర్జున్ చంటి సోడి రామారావు కామమ్మ జోగారావు సోడి సమ్మక్క కొమరం కోటేశ్వరావు సాయి కిరణ్ బాలకృష్ణ బాబు సిపిఎం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజాచైతన్య యాత్రను జయప్రదం చేయండి

**సిపిఐ పార్టీ నాయకులు పిలుపు**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ పార్టీ సమితి ఆధ్వర్యంలో జరిగే ప్రజా చైతన్య యాత్ర ఈనెల 6తారీకు నుంచి 12 వరకు కొనసాగుతుందని దుమ్ముగూడెం మండలంలో ఆగస్టు ఏడవ తేదీన జరిగే ప్రజా చైతన్య యాత్రకు భారీ సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని సిపిఐ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు లక్ష్మీ నగరం సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం ముఖ్య కార్యకర్త సమావేశం జరిగింది ఈ సందర్భంగా ప్రజా చైతన్య యాత్ర వాల్ పోస్ట్ పోస్టర్లను నాయకులు విడుదల చేశారు ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బొల్లోజు వేణు మాట్లాడుతూ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈనెల 7 వ తారీఖున 11 గంటలకు ప్రజా చైతన్య యాత్ర దుమ్ముగూడెం మండలం చేరుకుంటుందని దీనికి సిపిఐ దుమ్ముగూడెం మండల ముఖ్యనాయ కులు కార్యకర్తలు ప్రజా సంఘాల బాధ్యులు ఘన స్వాగతం పలికి యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసనగళ్ల వినిపిస్తూ ప్రజలను



చైతన్యం చేయడానికి యాత్ర నిర్వహిస్తున్నామని అలాగే దుమ్ముగూడెం మండలంలోని ప్రధాన సమస్యగా భద్రాచలం టు వెంకటాపురం ప్రధాన రహదారిని నిర్మించాలని అలాగే దుమ్ముగూడెం మండలంలో ప్రగల్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గిరిజన ప్రాంత రైతుల భూములను సస్యశ్యామలం చేయాలని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలని ఎన్నో సంవత్సరాలుగా పోడు సాగు చేసుకుంటున్న వారికి ఇంకా మిగిలి ఉన్న పోడు దారులకు పట్టాలు ఇవ్వాలని రైతాంగానికి యాప్ లేకుండా యూరియా సరిపడా అందించాలని దుమ్ముగూడెం మండలంలోని అనేకప్రధాన సమస్యలపై ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రజా చైతన్య యాత్రకొనసాగుతుందని ఈ యాత్రలో అనేకమంది పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బొల్లోజు వేణు సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్ సీనియర్ నాయకుడు నోముల రామిరెడ్డి చప్పిడి రామచంద్ర రావు కుంజ సత్తిబాబు లక్ష్మయ్య సీతయ్య తదితరులు పాల్గొన్నారు




## కొమ్ముగూడెంలో సోయం రాజు దశదిన కార్యక్రమం

**దమ్మపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త:**



దమ్మపేట మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామం మాజీ సర్పంచ్ సోయం రాజు దశదిన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొని సోయం రాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దమ్మపేట మండల మాజీ వైస్ ఎంపీపీ దార మల్లికార్జున్ రావు, జిల్లా నాయకులు సోయం భద్రం, తెలంగాణ ఉద్యమ నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వల్పంగా తగ్గిన పామాయిల్ గెలల ధర

**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 2 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ జూలై నెలకు గాను టన్ను పామాయిల్ ధరను ప్రకటించింది. జూన్ నెలలో టన్ను పామాయిల్ గెలల ధర రూ.23,783లు ఉండగా, జూలై నెలకు గాను రూ.23,488లుగా ప్రకటించారు. దీంతో గత నెలను పోల్చుకుంటే రూ.295లు స్వల్పంగా ధర తగ్గింది.

## జైల్‌భరోను విజయవంతం చేయండి

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 2 ప్రభాతవార్త:**

సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యుయూ సంయుక్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 10 వ తేదీన తలపెట్టిన జైల్ భరో ను విజయవంతం చేయాలని ఏఐఏడబ్ల్యుయూ జిల్లా నాయకులు బి చిరంజీవి ఆయా సంఘాల శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పండువారిగూడెంలో మొడియం నాగేశ్వరరావు అధ్యక్షతన గ్రామ శాఖ సర్వసభ్య సమావేశం సీసం రాము గృహంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చిరంజీవి మాట్లాడుతూ వీబీజీ రామ్ జీ పేరుతో నూతనంగా అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం తో గ్రామీణ కూలీల కు అపార నష్టం వాటిల్లుతుందని వాపోయారు. అనంతరం జైల్ భరో ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. మండల కమిటీ సభ్యులు గోవిందు, తిరుపతమ్మ, సీసం మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురై మహిళ మృతి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల పరిధిలోని కే దంతనం గ్రామానికి చెందిన సిద్ది వరం (60) అనే మహిళ పాముకాటుకు గురై ఆదివారం మృతి చెందింది గ్రామ సమీపంలోని పత్తి చేలో కూలీ పనులకు వెళ్లి పనిచేస్తుండగా పాముకాటుకు గురైంది దీంతో సమీప నరసాపురం పిహెచ్సికి బంధువులు తరలించారు అక్కడనుండి 108 ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు అప్పటికే ఆమె మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు దీంతో కుటుంబ సభ్యులు బంధువులు కన్నీరు మున్నీరు అయ్యారు



# ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా 17వ మహాసభలను జయప్రదం చేయండి

## కార్మికులకు ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు పిలుపు

**కల్లూరు, ఆగష్టు 02, ప్రభాతవార్త**

సుదీర్ఘ పోరాటాల చరిత్ర కలిగిన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఖమ్మం జిల్లా 17వ మహాసభలు ఆగస్టు 23 ,24 తేదీలలో సత్తుపల్లి లో జరగనున్నాయని కార్మికులు అధిక సంఖ్యలో హాజరై ఆ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం కల్లూరు లో జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కార్మికుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతంలో తొలిసారి జిల్లా మహాసభలు జరగనున్నాయని ఆయన తెలియజేశారు. ఈ మధ్యకాలంలో సింగరేణి సత్తుపల్లి ప్రాంతానికి వచ్చిన తరువాత కార్మికుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. సింగరేణితోపాటు దాని అనుబంధ ఫ్యాక్టరీలు సత్తుపల్లి ప్రాంతానికి రావడంతో సంగటిత అసంఘటిత రంగ కార్మికులతో ఈ ప్రాంతం మొత్తం కలకలలాడుతుంది అన్నారు. కార్మికులకు రావలసిన కనీస వేతనాలు, హక్కులను రాబట్టటానికి ఏఐటీయూసీ అనునిత్యం పోరాడుతుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 హక్కుల చట్టాలలో 40 ఏఐటీయూసీ పోరాటం ద్వారానే వచ్చాయన్న విషయాన్ని కార్మికులు మరవకూడదన్నారు. భారతదేశ కార్మిక ఉద్యమంలో ఏఐటీయూసీ పెద్దన్న పాత్ర పోషిస్తుంది అన్నారు. ఆగస్టు 23 24వ తేదీలలో జరిగే ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా 17 వ మహాసభలలో ప్రతి కార్మికుడు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాప్ !! ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కల్లూరు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఒడల కృష్ణ, షేక్ వజీర్ మియా, నల్లగట్ల చిన్న, చింతపల్లి శ్రీను, అంజలి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.




# జిల్లెళ్ల మోహన్ రెడ్డి కు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**కల్లూరు, ఆగష్టు 02, ప్రభాతవార్త**



కల్లూరు మండలం కప్పలబంధం గ్రామంలో ఆదివారం నిర్వహించిన జిల్లెళ్ల కృష్ణారెడ్డి సోదరుడు మోహన్ రెడ్డి దశ దినకర్మ కార్యక్రమంలో కల్లూరు మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన దుర్గాప్రసాద్ కేసర శ్రీనివాసరెడ్డి, జిల్లెళ్ల కృష్ణారెడ్డి, మోహన రెడ్డి కుమారుడు సత్యనారాయణ రెడ్డి ల తో కలిసి మోహన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మేకల ప్రసాద్, బాలరాజు, ఈశ్వర్ రెడ్డి, పుల్లారెడ్డి, పసుపర్తి మోహన్ రావు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపరచాలి

## బిజెపిడిమాండ్

**సత్తుపల్లి ఆగస్టు 2 ప్రభాత వార్త**



సత్తుపల్లి వంద పడకల ఏరియా ఆసుపత్రిలో సరిపడా వైద్య సిబ్బంది, మందులు, మౌలిక సదుపాయాలులేకపోవడంతో నిరుపేద ప్రజలు తీవ్ర ఇబ్బందులకుగురవుతున్నారని భారతీయ జనతా పార్టీ ఆందోళన వ్యక్తం చేస్తోంది. హాస్పటల్ పరిస్థితులపై బిజెపి టౌన్ అధ్యక్షులు బానోతు విజయ్ ఆదివారం పత్రికలకువివరించారు.ఒకవైపు ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక వైద్య ఖర్చులతో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, మరోవైపు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు కూడా ఆశించిన స్థాయిలో వైద్య సేవలు అందడం లేదనే పరిస్థితి బాధాకరం.సరిపడా వైద్య సిబ్బంది లేకపోవడం, అవసరమైన మందులు అందుబాటులో లేకపోవడం, అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో స్పందించే వ్యవస్థ బలహీనంగా ఉండటంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రానున్న వర్షాకాలంలో డెంగీ, వైరల్ జ్వరాలు, ఇతర సీజనల్ వ్యాధులు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం ప్రచారాలకే పరిమితం కాకుండా, సత్తుపల్లి ఏరియా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అవసరమైన మందులు, వైద్య పరికరాలు, అత్య వసర సేవలను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచి ప్రజలకు నాణ్య మైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాల అని విజయ్ డిమాండ్ చేశారు. సత్తుపల్లి ప్రజల ఆరోగ్యంతో నిరక్ష ్యం చేయడం తగదని, ప్రభు త్వం వెంటనే స్పందించి ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరిం చాలని, లేనిపక్షంలో ప్రజల తరఫున భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందనీ విజయ్ డిమాండ్ చేశారు.

# జిల్లా మీడియా కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ గా కనుబుద్ధి దేవ నియామకం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**



టిపిసిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మీడియా అండ్ కమ్యూనికేషన్ జిల్లా కోఆర్డినేటర్ గా దుమ్ముగూడెం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కనుబుద్ధి దేవాను అధిష్టానం నియమించింది ఈ మేరకు టీపీసీసీ నుండి ఉత్తర్వులు జారీ చేశారు దుమ్ముగూడెం మండలం కే లక్ష్మీ ్మపురం గ్రామానికి చెందిన కను బుద్ధి దేవ కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పనిచేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉంటూ అధిష్టానం దృష్టికి వెళ్లాడు దీంతో దేవాకు రెండవసారి ఈ బాధ్యతలను అప్పగించింది రెండవసారి కోఆర్డినేటర్ గా నియమించడం పట్ల పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు దేవాను అభినందించారు.

**కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా...**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రెండవసారి అధికారంలోకి వచ్చేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను సమన్వ యం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి పనిచేస్తానని కనుబుద్ధి దేవ విలేకరులకు తెలిపారు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనపై ఉన్న నమ్మకంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించినందుకు టీపీసీసీ నాయకులకు ఉమ్మడి జిల్లా మంత్రులకు మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు

# సత్తుపల్లి సింగరేణి ఏరియా కొత్త జియంగా వెంకటాచారి

## ఎమ్మెల్యే ని కలిసిన నూతన జీఎం వెంకటాచారి

**సత్తుపల్లి ఆగస్టు 2 ప్రభాతవార్త**

సత్తుపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ గా సిరికొండ వెంకటాచారి బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా జాయిన్ అయినా జీఎం వెంకటాచారి ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందనుమర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. సత్తుపల్లి సింగరేణి ఏరియా అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం ,నియోజకవర్గానికి సింగరేణి సంస్థ ద్వారా అందించే పలు సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసేవిధంగాసహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు నూతన జిఎం వెంకటాచారికిసూచించారు. సత్తుపల్లి జేవిఆర్ఓసి లో వెంకటాచారి 2012లో తొలిసారిగా ప్రాజెక్ట్ మేనేజర్ గా విధుల్లో జాయిన్ అయి దాదాపు ఐదు సంవత్సరాలు విధులు నిర్వహించి ప్రమోషన్ పై ప్రాజెక్టు అధికారిగా వెళ్లారు. అనంతరం తిరిగి 2020 నుండి 2023 వరకు సత్తుపల్లి జేవిఆర్ఓసిలో ప్రాజెక్టు మేనేజర్ గా విధులు నిర్వహించారు. సత్తుపల్లి ప్రాంతంలో దాదాపు 8 సంవత్సరాలు పాటు విధులు నిర్వహించిన అనుభవం ఉన్న వెంకటాచారి తిరిగి నూతనంగా ఏరియాజనరల్ మేనేజర్ గాఈ ప్రాంతానికి వచ్చి విధుల్లో జాయిన్ అవ్వడం జరిగింది. మేనేజర్ స్థాయి నుంచి ఏరియా జనరల్ మేనేజర్ స్థాయికి అంచెలంచలాగా ఎదిగితిరిగి సత్తుపల్లి ప్రాంత సేవలు అందించటానికి వచ్చిన వెంకటాచారిని ఎమ్మెల్యే ఆప్యాయతగా పలకరించి సింగరేణి సంస్థ మరింత అభివృద్ధి పదం వైపు కృషి చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షి ంచారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాసును కొత్తగూడెం కార్పొరేట్ కు బదిలీ అయ్యారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో ఎస్ ఓ టు జి ఎం బొల్లం శ్రీనివాస్ ,జేవిఆర్ ,కిష్టారం, ప్రాజెక్టు అధికారులు ఎన్విఆర్ ప్రహ్లాద్, సునీల్ వర్మ, మండల పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ జక్కులప్రభాకర్ ,పానుగంటి రాంబాబు, తదితరులు ఉన్నారు.



# క్విట్ ఇండియా స్ఫూర్తితో జైల్ భరోకు సై..!

## కార్మిక కోడ్లకు వ్యతిరేకంగా పోరాటం ఉధృతం

## సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించండి: ఎంబీ నర్సారెడ్డి

**భద్రాచలం, ఆగస్టు 2( ప్రభాతవార్త):**

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఈ నెల 10న నిర్వహించే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ సీనియర్ నాయకులు ఎం.బి. నర్సా రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం భద్రాచలంలోని చంద్రరావు భవన్‌లో నిర్వహించిన మార్బుల్, గ్రానైట్ కార్మికుల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.దేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు




చేస్తున్న విధానాలు రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికుల హక్కులను దెబ్బతీస్తున్నాయని ఆయన ఆరోపించారు. గతంలో రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్లచట్టాలను రైతుల ఐక్య పోరాటంతో వెనక్కి తీసుకోవాల్సి వచ్చిందని గుర్తు చేశారు. అదే విధంగా ప్రస్తుతం కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక కోడ్లను అమలు చేస్తూ కార్మికుల హక్కులను హరిస్తున్నారని విమర్శించారు.ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యల వల్ల వ్యవసాయ కార్మికుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా పోరాడి కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు గట్టి సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ నెల 10వ తేదీ ఉదయం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే జైల్ భరో కార్యక్రమానికి కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు సురేష్, ట్రెజరర్ చంటి, శ్రీను, భాష, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# కమ్యూనిజం అజరామరం ఈ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలి

### కమ్యూనిస్టుల ఆవశ్యకత పెరుగుతోంది
### సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు
### ఖమ్మం రూరల్, తిరుమల పాలెం మండలాల సిపిఐ శిక్షణా తరగతులు




**ప్రభాత వార్త / ఖమ్మం రూరల్ :**

సిపిఐ పార్టీ 100 ఏండ్ల చరిత్రలో అధికారం ఉన్నా లేకపోయినా ప్రజా సమస్యలపై పోరాడుతూ అజరామరంగా కొనసాగుతోందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీలోని ముత్తగూడెం లోని అనుముల రామ్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాల సిపిఐ శిక్షణా తరగతులను నిర్వహించారు. తొలుత ముత్తగూడెంలో ఏర్పాటుచేసిన అరుణ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మొహమ్మద్ మోలానా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ... కమ్యూనిస్టులకు అధికారంతో అవసరం లేదని బూర్జువా పార్టీలకు మాత్రమే అధికారం కావాలన్నారు. ఆ పార్టీలు అధికారం ఉన్నప్పుడు కనిపిస్తాయని అధికారం పోయిన తర్వాతికి కాలగర్భంలో కలిసిపోతాయన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంతో పాటు హక్కులు సాధించడంలో కమ్యూనిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఇందులో ప్రధానంగా హక్కులు సాధించడంలో ప్రజల పక్షాన చట్టసభల్లో గల మెత్తెందుకు ఎంపీ ఎమ్మెల్యేలు ఉన్నారన్నారు. కానీ డబ్బు ప్రభావం పెరగడంతో కమ్యూనిస్టులు బలహీనపడ్డారని, కార్పొరేట్ శక్తులు బలపడి దేశాన్ని దోచుకుంటున్నాయన్నారు. అలాగే మతం ముసుగులో మోడీ ప్రజల మధ్య అవాంతరాలను సృష్టిస్తూ అధికారాన్ని అనుభవిస్తున్నారని దుయ్యబట్టారు. తామెప్పుడు మతంపై విమర్శలు చేయలేదని కేవలం కుల మత ఆంతర్యాలు లేని సమ సమాజ రూపాన చందాలని మాత్రమే కోరామన్నారు. మరి శ్రీరాముడి పేరుతో రాజకీయం చేస్తున్న మోడీ తన హయాంలోనే నిర్మితమైన అయోధ్యలో 14 వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు. వారికి మతం దేవుళ్ళ పట్ల ఎటువంటి ప్రేమ లేదని కేవలం అధికారకాంక్షం మాత్రమే అని స్పష్టం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు ఆవశ్యకత పెరుగుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రపంచాన్ని గుప్పిట్లో పెట్టుకుని నడిపిస్తున్న ట్రంప్ కూడా కమ్యూనిస్టు భూతం ప్రపంచాన్ని ఆవహించబోతుందని పేర్కొన్నాడన్నారు. అలాగే ఢిల్లీ జంతర్ మంతర్ ఉద్యమ సాధాంతం విద్యార్థులు ఇంక్విలాబ్ జిందాబాద్ అనే స్లొగన్స్ తోనే ముందుకు సాగారన్నారు. అలా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేంతవరకు పోరాడారన్నారు. ఈ సందర్భంలో ఇంట్లో తల్లిదండ్రులతో ఒక్క చంప దెబ్బతిని వారు పోలీసులతో లాటి దెబ్బలు తిని ఎదురెడ్డి నిలబడ్డారన్నారు. కమ్యూనిస్టులు కూడా ఆ పోరాట పటిమ అవసరమని దిశా నిర్దేశం చేశారు. ఈ శిక్షణా తరగతుల్లో ఉపాధ్యాయుడిగా భాగం హేమంతరావు ప్రిన్సిపాల్ గా సిద్ధినేని కర్ణ కుమార్ వైస్ ప్రిన్సిపల్ గా ఉన్నం రంగారావు చెరుకుపల్లి భాస్కర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు మెడకంటి చిన్న వెంకటరెడ్డి, రాష్ట్ర గిరిజన సంఘం అధ్యక్షులు అజ్మీరా రామ్మూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, సింగ్ నరసింహారావు, ఏనుగు వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు దంతాల బాలరాజు, లింగా వెంకటనారాయణ, సురేందర్, పగిళ్ల వీరభద్రం, యడ్లపల్లి శంకరయ్య , బూర నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్ పాషా, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, 28, 32 వార్డుల సిపిఐ కౌన్సిలర్లు దండి రంగారావు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# నిరుద్యోగి వేణుకుమార్ ఆత్మహత్యపై భట్టి స్పందించాలి

**నేలకొండపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త:**

ర్నాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీల వల్ల నిరుద్యోగి వేణుకుమార్ ఆత్మహత్య పాల్పడ్డారని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని బిజేవైఎం మాజీ జిల్లా అధ్యక్షులు అనంతు ఉపేందర్ గౌడ్ వెల్లడించారు. నిరుద్యోగి వేణుకుమార్ ఆత్మహత్యపై రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందించాలని ఆయన అన్నారు. ఆదివారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో బిజేవైఎం మాజీ జిల్లా అధ్యక్షులు అనంతు ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ ముదిగొండ మండలం న్యూ లక్ష్మిపురం గ్రామానికి చెందిన నిరుద్యోగి వేణుకుమార్ ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం అన్నారు. వేణుకుమార్ ఆత్మహత్య కు పాల్పడిన పరిస్థితుల పై ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపి, వాస్తవాలను వెల్లడించాలని ఆయన అన్నారు. ఒకవేళ నిరుద్యోగ సమస్యలు, ఉద్యోగాలపై నిరాశ లేదా ఇతర కారణాలు ఈ ఘటనకు దారితీసి ఉంటే, అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల అమలు పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఉద్యోగ నోటిఫికేషన్లు, జాబ్ క్యాలెండర్ విడుదల వంటి అంశాలపై ఆలస్యం లేకుండా నిర్ణయాలు తీసుకుని, నిరుద్యోగ యువతకు భరోసా కల్పించాలని ఆయన చెప్పారు. యువత భవిష్యత్తుకు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించి, ఉపాధి అవకాశాలు పెంచే చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. వేణుకుమార్ కుటుంబ సభ్యులకు ధైర్యం గా ఉండాలని తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటున్నానని ఆయన చెప్పారు.

# ఘనంగా ప్రపంచ స్నేహితుల దినోత్సవ వేడుకలు



**నేలకొండపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త :**

ప్రపంచ స్నేహితుల దినోత్సవ వేడుకలు ఆదివారం నేలకొండపల్లి మండలం నందు ఘనంగా జరుపుకున్నారు. సోషల్ మీడియా వేదికగా స్నేహితులకు పలు సందేశాలను పంపిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రమైన నేలకొండపల్లి నందు స్నేహితులు సంబురాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. కోరట్లగూడెం గ్రామంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ షిఫ్ డే వేడుకలు నిర్వహించారు. స్నేహితులకు ఫ్రెండ్స్ షిఫ్ బ్యాండ్ కట్టి, స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు షేక్ సైదా, షేక్ మహబూబ్, పాషా, లాల్పాషా, రావూరి సాయి, కొత్తపల్లి సాయి, గడిపల్లి నవీన్, గుండా అజిత్, షేక్ రాహుల్, మీసాల తేజ, మార్తి భరత్, షేక్ రహీం, బాషా, షేక్ షిలార్, గుండా కోటి, కందికొండ రవితేజ, షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, మండలం లోని ప్రజలకు వివిధ శాఖల అధికారులు వాట్సాప్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

# అట్టహాసంగా ఆషాడం మైసమ్మ బోనాలు

### భక్తి పారవశ్యంలో మునిగిన శ్రీ సాయి బృందావన్ కాలనీ మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**ప్రభాత వార్త ఖమ్మం రూరల్:**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులో గల శ్రీ సాయి బృందావన్ కాలనీలో ఆదివారం ఆషాడం మైసమ్మ బోనాల మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకుని, శివసత్తుల విన్యాసాలు, డప్పు వాయిద్యాల నడుమ నిర్వహించిన భారీ ఊరేగింపు కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. జై మైసమ్మ నినాదాలతో కాలనీ అంతా మారుమోగింది. అనంతరం కాలనీ ప్రవేశ ద్వారం వద్ద వెలసిన మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు బోనాలు సమర్పించారు. నైవేద్యాలు సమర్పించడంతో పాటు సంప్రదాయం ప్రకారం జంతు బలి ఇచ్చి ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ బోనాల వేడుకల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సిపిఐ కౌన్సిలర్ దండి శ్రీజలోకేష్ బోనం ఎత్తుకొని మహిళలతో కలిసి ఊరేగింపులో పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గుణగంటి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి సురభి సాయి కృష్ణ గౌరవ అధ్యక్షుడు ఏ శ్రీనివాసరావు కమిటీ సభ్యులు వెంకట్ రెడ్డి శ్రీనివాస్ చారి, జంపాల కిరణ్, మహిళలు, యువకులు, చిన్నారులు, సిపిఐ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లింగస్వామికి ఘన సన్మానం



**నేలకొండపల్లి ఆగస్టు 2 ప్రభాతవార్త :**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడుగా చెరువుమాదారం గ్రామానికి చెందిన తెలగొర్ల లింగస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నేలకొండపల్లి లోని భక్త రామదాసు సర్వీస్ సొసైటీ కార్యాలయం నందు తెలగొర్ల లింగస్వామికి సొసైటీ కమిటీ ప్రతినిధులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పచ్చ తిరుపతయ్య, కార్యదర్శి గెల్లా వెంకట రమణగుప్తా, కోశాధికారి దండా రవీంద్రబాబు, ప్రతినిధులు గెల్లా జగన్ మోహన్ రావు, నంచర్ల దేవి ప్రసాద్, ఏటుకూరి వెంకటరామారావు, కనపర్తి కోటేశ్వరావు, దోసపాటి చంద్రశేఖర్ , రేగూరి హనుమంతరావు, బండారుపల్లి నాగేశ్వరరావు, పొన్నగాని శ్రీనివాసరావు, వల్లంచట్ల భాస్కరరావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, యలమద్ది లెనిన్, దేవరశెట్టి లక్ష్మణరావు, షేక్. ఖాసీంసాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

# విజయ దీపం

## గిరి బిడ్డలకు పోటీ ప్రపంచం వైపు మరో అడుగు పీఓ బి.రాహుల్

**భద్రాచలం, ఆగస్టు 2 (ప్రభాతవార్త)**

గిరిజన విద్యను జాతీయ స్థాయి పోటీకి అనుగుణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో భద్రాచలం ఐటీడీఏ మరో వినూత్న విద్యా సంస్కరణకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే విశేష ఫలితాలు అందించిన ఉద్దీపకం-1, ఉద్దీపకం-2 విజయాన్ని కొనసాగిస్తూ ఇప్పుడు ఉద్దీపకం-3 వర్క్‌బుక్‌ను విద్యార్థుల ముందుకు తీసుకొస్తోంది. గిరి బిడ్డల్లో భాషా నైపుణ్యాలు, గణిత సామర్థ్యం, తార్కిక ఆలోచన, పోటీ పరీక్షలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా రూపొందింది.

భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆలోచనతో రూపొందిన ఈ వర్క్‌బుక్‌లు సాధారణ పాఠ్యాంశాలకు పరిమితం కాకుండా, నవోదయ, గురుకులం, సైనిక్ స్కూల్, కేంద్రీయ విద్యాలయాల వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసేలా రూపొందించడం విశేషం. గ్రామీణ, గిరిజన విద్యార్థులు కూడా జాతీయ స్థాయిలో పోటీ పడే సామర్థ్యం సాధించాలని లక్ష్యంగా ప్రతి అంశాన్ని ఆచరణాత్మకంగా రూపొందించారు.



**ఉద్దీపకం-3లో ప్రత్యేకతలు**

1, 2 తరగతుల విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, గణితంలో ప్రాథమిక నైపుణ్యాల అభివృద్ధి. 3వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్, గణిత సాధన పుస్తకాలు. 4, 5 తరగతుల విద్యార్థులకు చదవడం, రాయడం, మాట్లాడే నైపుణ్యాల పెంపు. ఇంగ్లీష్ వ్యాకరణంపై ప్రత్యేక శిక్షణ. గణితంలో తార్కిక ఆలోచన పెంచే ప్రశ్నావళి. ఐటీ, రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు (AI) వంటి ఆధునిక అంశాలకు పరిచయం. నవోదయ, గురుకులం, కేంద్రీయ విద్యాలయాలు, సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలకు నమూనా ప్రశ్నపత్రాలు. ఓఎంఆర్ షీట్లతో పరీక్షా విధానంలో సాధన.




**ఉద్దీపకం-1, 2తో మెరుగైన ఫలితాలు**

ఇప్పటికే అమలులో ఉన్న ఉద్దీపకం-1, 2 వర్క్‌బుక్‌ల వల్ల విద్యార్థుల్లో చదవడం, రాయడం, గణిత సమస్యల పరిష్కారంలో గణనీయమైన పురోగతి కనిపించింది. వర్క్‌బుక్ నిర్వహణలో సుమారు 95 శాతం మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు అధికారులు తెలిపారు.

**పెరిగిన తల్లిదండ్రుల నమ్మకం**



గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో తల్లిదండ్రుల విశ్వాసం కూడా పెరిగింది. గత విద్యాసంవత్సరంలో సుమారు 1,100 మంది విద్యార్థులు చేరగా, ఈ ఏడాది అదనంగా 600 మంది చేరడం ఈ కార్యక్రమం ప్రభావానికి నిదర్శనంగా నిలిచింది.

**మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరణ**

గత నెల 29న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార-పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఉద్దీపకం-3 వర్క్‌బుక్‌ను ఆవిష్కరించారు. త్వరలోనే అన్ని గిరిజన సంక్షేమ పాఠశాలలకు ఈ పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు ఐటీడీఏ పీఓ బి. రాహుల్ తెలిపారు.

# వరుణుడు కన్నెర్ర చేసిన వేళ

## సీతారామా.......నీవే శరణు
## ఆగస్టు 15 పైనే రైతుల భవితవ్యం
## గోదావరి జలాలొస్తేనే ఆయకట్టు సాగు
## నీటి విడుదల లో జాప్యమైతే తీవ్ర నష్టం
## తుమ్మల చెరువు ఆయకట్టు రైతుల సమావేశం

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 02**

ఎల్‌నినో ప్రభావంతో వరుణుడు కన్నెర్ర చేసిన వేళ,వర్షాలు కురవక ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకమైన సందర్భంలో తుమ్మల చెరువు ఆయకట్టు రైతులకు సీతారామ ప్రాజెక్టు శరణు కానుంది.ఆగస్టు 15వ తారీఖున తుమ్మలచెరువు ఆయకట్టు రైతుల సాగు భవితవ్యం తెలియనుంది. కాకతీయుల ప్రసిద్ధిగాంచిన తుమ్మలచెరువుకు సీతారామ ప్రాజెక్టు లో భాగమైన మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలు తరలిస్తేనే ఆయకట్టులోని సుమారు ఆరువేల ఎకరాల రైతుల భూములు సాగు కానున్నాయి.ఇటీవల కురిసిన వర్షాలు కూడా రైతులకు శాపాన్నే మిగిల్చాయి. నాలుగు రోజులుగా కురిసిన వర్షాలకు తుమ్మలచెరువులోకి ఆశాజనకంగా నీళ్లు చేరకపోవడంతో, మరో ప్రక్క రైతులు వరి నార్లు పోసి నెల రోజులు దాటిపోతున్న పరిస్థితుల్లో ఆయకట్టు పరిధిలోని కుందారం, చదలవాడ, ఊరవాయ కాలువల కింద ఉన్న ఆయకట్టు రైతులు ఆదివారం మొండికుంట గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో ఆగస్టు 15 కు తుమ్మల చెరువుకు గోదావరి జలాలు





అందిస్తామన్న ప్రభుత్వ నిర్ణయాన్ని పరిగణలోకి తీసుకొని,అదే క్రమంలో ఇప్పటికే చెరువులో ఉన్న నీటిని విడుదల చేసి సాగుకు సమాయత్తం అవుదామనే నిర్ణయాలపై సమాలోచనలు చేశారు. కానీ నీటి నిల్వ తక్కువగా ఉన్న పరిస్థితుల్లో గోదావరి జలాలను తుమ్మలచెరువుకు తరలించిన తర్వాతనే చెరువు నుంచి నీటి విడుదల కు ఏకగ్రీవమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా సీతారామ ప్రాజెక్ట్ డిఈ శ్రీనివాస్ ను రైతులు చరవాణిలో సంప్రదించి మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకానికి సంబంధించిన నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో వారు వివరణ ఇస్తూ ఆగస్టు 15 కు తుమ్మలచెరువు గోదావరి జలాలను అందించనున్నామని తెలియజేశారు. దీంతో రైతులందరి ఖరీఫ్ సాగు భవితవ్యం ఆగస్టు 15 పైనే ముడిపడి ఉంది. నిర్దేశిత గడువుకు నీరు ఒకవేళ విడుదల చేయలేక పోతే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి కూడా ఏర్పడనుంది.ఇప్పటికే ఖరీఫ్ సాగు ఆలస్యమైన సందర్భంగా పోసిన వరి నారులు కూడా ముదిరిపోయి దిగుబడి తగ్గే అవకాశం కూడా లేకపోలేదు.ఆగస్టు 15 కు గోదావరి జలాలను తుమ్మలచెరువుకు విడుదల చేయకపోతే ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధమవుతావని,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇచ్చిన హామీ ప్రకారం ఎదురుచూస్తున్నామని, నిర్దేశిత గడువులోగా సాగునిరందించాలని,లేనిపక్షంలో ఈ ప్రాంతాన్ని ఎడారి చేసి ఇక్కడ నుంచి తరలించే నీటిని అడ్డుకుంటామని,పంప్ హౌస్ ను ముట్టడిస్తామని, నిరాహార దీక్షలు చేస్తామని పలువురు రైతు సంఘ ప్రతినిధులు తెలిపారు.





# గోదావరి వరదలకు దెబ్బతిన్న జాతీయ రహదారి

## ప్రమాద అంచున ప్రయాణం

## తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ప్రజల విజ్ఞప్తి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

గోదావరి వరదల ప్రభావంతో బూర్గంపహాడ్ గ్రామ శివారులో ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతం వేలేరు వెళ్లే జాతీయ రహదారి తీవ్రంగా దెబ్బతిన్నది. రహదారి పక్క భాగం పలుచోట్ల కోతకు గురై అంచులు కుంగిపోవడంతో వాహనాల రాకపోకలు ప్రమాదకరంగా మారాయి. మరోచోట కల్వర్టు సమీపంలో కూడా రహదారి దెబ్బతినడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ మార్గంలో ప్రతిరోజూ వందలాది వాహనాలు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు ప్రయాణిస్తుండటంతో ఎప్పుడు ప్రమాదం సంభవిస్తుందోనన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారులకు ఈ దెబ్బతిన్న రహదారి మరింత ప్రమాదకరంగా మారింది.అందువల్ల సంబంధిత జాతీయ రహదారుల శాఖ అధికారులు వెంటనే స్పందించి, దెబ్బతిన్న రహదారికి అత్యవసర మరమ్మతులు చేపట్టి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలకు సురక్షిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి : కలెక్టర్

**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు 2 (ప్రభాతవార్త):**

సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.